
# జనం పవర్ జర్నలిస్ట్

MSME No. UDYAM-KM-02-0005137

నిజం వైపు, జనం కోసం

సంపుటి: 01 సంచిక : 05 సీఈవో: తుడుం పద్మావతి ఎడిటర్ : తుడుం జితేందర్ పేజీలు : 06 గురువారం 20-08-2026


# సీటు రగడ..

**సీఎం రేవంత్‌పై కొండా సుష్మిత సంచలన వ్యాఖ్యలు**

- పరకాల టికెట్‌పై రేవంత్‌ను ప్రశ్నించిన కొండా సుష్మిత
- రేవూరికి టికెట్ ఎలా ఖరారు చేస్తారని నిలదీత
- టికెట్లను అధిష్ఠానమే నిర్ణయిస్తుందని స్పష్టీకరణ
- కొండా మురళికి ఎమ్మెల్సీ హామీ ఎందుకు అమలు కాలేదని ప్రశ్న
- బీసీల పట్ల వివక్ష చూపుతున్నారని రేవంత్‌పై ఆరోపణలు



2

జనంపవర్ జర్నలిస్ట్,డెస్క్

తెలంగాణ కాంగ్రెస్‌లో పరకాల అసెంబ్లీ టికెట్ వ్యవహారం మరోసారి వేడెక్కింది. వచ్చే ఎన్నికల్లో పరకాల నుంచి ప్రస్తుత ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవల పిలుపునిచ్చారు. దీనిపై మంత్రి కొండా సురేఖ కుమార్తె కొండా సుష్మిత తీవ్రంగా స్పందించారు. ఎన్నికలకు ఇంకా రెండేళ్ల సమయం ఉండగానే అభ్యర్థిని ఎలా ప్రకటిస్తారని ప్రశ్నించారు.పరకాలలో రేవూరి ప్రకాశ్‌రెడ్డికి

## కొండా సుస్మిత వ్యవహారంపై టీపీసీసీ సీరియస్

2



# జెన్ జీ పై మోదీ సర్కార్ ఫోకస్

- ప్రతి రోజూ ఓ యూనివర్సిటీకి ఒక కేంద్ర మంత్రి!
- నీట్ పేపర్ లీక్ నిరసనల నేపథ్యంలో కేంద్రం కీలక నిర్ణయం
- వన్ డే వన్ యూనివర్సిటీ పేరుతో సరికొత్త మాస్ అవుట్‌రీచ్ ప్రోగ్రామ్‌కు ప్లాన్
- యువత సవాళ్లు, ఆకాంక్షల్ని నేరుగా తెలుసుకోనున్న మోదీ ప్రభుత్వం

2

జనంపవర్ జర్నలిస్ట్,డెస్క్

దేశంలోని యువతీయువకులను (జెన్ జీ)ని ఆకట్టుకునేందుకు, వారికి మరింత దగ్గరయ్యేందుకు కేంద్ర ప్రభుత్వం కొత్త కార్యక్రమాన్ని చేపట్టేందుకు సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా దేశంలోని యూనివర్సిటీలకు ప్రతి రోజూ ఒక కేంద్ర మంత్రిని పంపించాలని ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం యోచిస్తోంది. 'వన్ డే, వన్ యూనివర్సిటీ' పేరుతో చేపట్టనున్న ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులతో మంత్రులు నేరుగా మాట్లాడి, వారి అభిప్రాయాలు, సమస్యలు, దేశానికి సంబంధించిన వివిధ అంశాలపై వారి ఆలోచనలను తెలుసుకోనున్నారు. ఈ కార్యక్రమం ద్వారా కేవలం ప్రభుత్వ పథకాల్ని ప్రచారం చేయడం మాత్రమే కాకుండా, యువత ఏమనుకుంటున్నారు?, వారి ప్రధాన సమస్యలు ఏంటి? దేశంలో జరుగుతున్న పరిణామాలపై వారి అభిప్రాయాలు ఎలా ఉన్నాయి? వంటి అంశాల్ని తెలుసుకోవడంపై కూడా ప్రభుత్వం దృష్టి పెట్టనుంది. విద్యార్థులకు ముఖ్యంగా యువత కోసం అమలు చేస్తున్న వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అవకాశాల్ని కూడా కేంద్ర మంత్రులు వివరించనున్నారు. విద్యార్థుల కోపాన్ని తగ్గించి, వారితో నేరుగా మాట్లాడేందుకే ఈ కొత్త ప్రచారాన్ని ప్రారంభించినట్లు తెలుస్తోంది. ప్రధాని మోదీ అధ్యక్షతన బుధవారం జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో ఈ ప్రతిష్ఠాత్మక

**రైతుల ఆదాయాన్ని పెంచడమే**

# బ్యాంకుల లక్ష్యం

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**



2



# దక్కని చోటు..

- బీజేపీ జాతీయ కార్యవర్గంలో తెలంగాణ నేతలకు దక్కని చోటు..
- రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు
- తెలంగాణ బీజేపీ నేతల మధ్య వర్గపోరు ఉందన్న రాజాసింగ్
- ఢిల్లీకి వెళ్లి ఒకరిపై మరొకరు ఫిర్యాదులు చేసుకునే సంస్కృతి పెరిగిపోయిందని విమర్శ
- తెలంగాణ నేతలు మారరనే నిర్ణయానికి అధిష్ఠానం వచ్చి ఉంటుందని వ్యాఖ్య


2

## బలూచిస్థాన్‌లో

# పాక్ దాడులు..

**జోక్యం చేసుకోవాలంటూ ట్రంప్‌కు బలోచ్ నేతల లేఖ**

- 30 మందికి పైగా పౌరులు మరణించారని ట్రంప్‌కు బలోచ్ అమెరికన్ కాంగ్రెస్ లేఖ
- దాడుల్లో అమెరికా ఆయుధాలు వాడారా? అని విచారించాలని విజ్ఞప్తి
- ఇది వైమానిక దాడి కాదన్న పాక్ సైన్యం
- తీవ్రంగా ఖండించిన బలోచ్ హక్కుల సంఘాలు
- నిజానిజాలు తేల్చాలంటూ అమెరికాకు బలోచ్ నేతల అభ్యర్థన



2

జనంపవర్ జర్నలిస్ట్,డెస్క్

బలూచిస్థాన్‌లో పాకిస్థాన్ సైన్యం ఇటీవల జరిపిన వైమానిక దాడుల ఘటన తీవ్ర రూపం దాల్చుతోంది.



# హరీశ్ రావు హౌస్ అరెస్ట్

- కోకాపేటలోని నివాసంలో హరీశ్ రావు హౌస్ అరెస్ట్
- సనత్‌నగర్‌లోని టిమ్స్ ఆసుపత్రి సందర్శనకు పిలుపునిచ్చిన హరీశ్ రావు
- ముందస్తు జాగ్రత్త చర్యగా హరీశ్ రావును గృహ నిర్బంధం చేసిన పోలీసులు
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

2

# సైన్యం చేతికి అధికార పగ్గాలు!

- పాకిస్థాన్‌లో అధ్యక్ష తరహా పాలన దిశగా సైన్యం అడుగులు
- దేశ పాలనలో సైన్యానికి అధికారికంగా కీలకపాత్ర కల్పించే యోచన
- 10 ఏళ్ల జాతీయ ప్రణాళికలో భాగంగా రాజ్యాంగ సవరణల ప్రతిపాదన
- తుర్కియే, ఈజిప్ట్ తరహాలో వ్యవస్థను మార్చాలని సైన్యాధిపతుల భావన
- ఇంకా ప్రతిపాదనల దశలోనే ఉన్న ఈ మార్పులపై రాజకీయ వర్గాల్లో చర్చ



2

**పాకిస్థాన్‌లో అధ్యక్ష పాలన?..**

జనంపవర్ జర్నలిస్ట్,డెస్క్

పాకిస్థాన్ రాజకీయ వ్యవస్థలో భారీ మార్పులకు అక్కడి సైనిక నాయకత్వం సిద్ధమవుతున్నట్టు బలమైన సంకేతాలు వెలువడుతున్నాయి. దేశంలో ప్రస్తుత పార్లమెంటరీ వ్యవస్థ స్థానంలో అధ్యక్ష తరహా పాలనను తీసుకురావడంతో పాటు పాలనాపరమైన నిర్ణయాల్లో సైన్యానికి అధికారికంగా కీలకపాత్ర కల్పించే ప్రతిపాదనలను పరిశీలిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఫీల్డ్ మార్షల్ అసిమ్

## ఎన్నికలకు సిద్ధంకండి..




2

- ఎన్నికలకు సిద్ధంకండి.. గెలుపే లక్ష్యంగా పని చేయండి: జగన్
- రాజమండ్రి రూరల్ నియోజకవర్గ నేతలతో జగన్ భేటీ
- కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందన్న జగన్
- రాబోయే ఎన్నికల్లో వైసీపీదే విజయమని ధీమా

# నా రాజకీయ జీవితంలో చూడలేదు

- ఒక పార్టీ మొత్తం అసెంబ్లీని బహిష్కరించడం నా రాజకీయ జీవితంలో చూడలేదు: చంద్రబాబు
- ప్రజాసమస్యలపై అసెంబ్లీ వేదికగా చర్చిస్తేనే విలువ ఉంటుందన్న చంద్రబాబు
- వైసీపీ నేతలు అసెంబ్లీకి రాకుండా తప్పించుకోవడం వింతగా ఉందని వ్యాఖ్య
- జగన్ కు రాజకీయాలు అవసరమా అనే అనుమానం ప్రజల్లో కలుగుతోందన్న సీఎం



2

జనంపవర్ జర్నలిస్ట్,డెస్క్

శాసనసభ సమావేశాలను బహిష్కరించాలని నిర్ణయించిన వైసీపీ అధినేత జగన్ పై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. అమరావతిలో మీడియా ప్రతినిధులతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడిన సీఎం... ఒక పార్టీ మొత్తం అసెంబ్లీని బహిష్కరించడం తన సుదీర్ఘ రాజకీయ జీవితంలోనే ఎన్నడూ

## మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావుకు ఊరట..

**లైంగిక వేధింపుల కేసు కొట్టివేత**

- పెళ్లిపేరుతో లైంగికంగా వేధించారంటూ యువతి ఫిర్యాదు
- ప్రైవేట్ ఫొటోలతో కాంతారావు బ్లాక్‌మెయిల్ చేశారని ఆరోపణ
- రియల్ ఎస్టేట్ పేరిట రూ.రూ.4 లక్షలు తీసుకున్నారని ఆరోపణ
- ఇరుపక్షాల వాదనలు విని కేసు కొట్టివేసిన హైకోర్టు

జనంపవర్ జర్నలిస్ట్,డెస్క్

బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావుకు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. ఆయనపై నమోదైన లైంగిక వేధింపుల కేసును న్యాయస్థానం

2



# సీటు రగడ..

మొదటి పేజీ రువాయి

మరోసారి టికెట్ ఇస్తామని రేవంత్‌రెడ్డి ఎలా చెబుతారని సుష్మిత నిలదీశారు. పరకాలలో రేవూరి ఎవరికైనా తెలుసా అని ప్రశ్నించారు. కాంగ్రెస్‌లో టికెట్లను పార్టీ అధిష్ఠానం నిర్ణయిస్తుందని, నేతలు కాదని అన్నారు.తన తండ్రి కొండా మురళిని రేవంత్‌రెడ్డి ఎందుకు పక్కన పెడుతున్నారని సుష్మిత ప్రశ్నించారు. కొండా మురళి సాధారణ నేత కాదని, కింగ్ మేకర్ అని వ్యాఖ్యానించారు. రేవంత్‌రెడ్డికి పీసీసీ అధ్యక్ష పదవి ఇవ్వాలని కాంగ్రెస్‌లో తొలుత కోరింది కొండా దంపతులేనని గుర్తుచేశారు. పీసీసీ చీఫ్ అయిన తర్వాత రేవంత్‌రెడ్డి తమ ఇంటికి వచ్చారా? అని ప్రశ్నించారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినా రాకపోయినా కొండా మురళికి ఎమ్మెల్సీ పదవి ఇస్తామని హామీ ఇచ్చారని సుష్మిత పేర్కొన్నారు. ఇప్పటి వరకు ఆ హామీ ఎందుకు అమలు కాలేదని ప్రశ్నించారు. సంగారెడ్డి టికెట్‌ను అధిష్ఠానం నిర్ణయిస్తుందని చెప్పిన సీఎం.. పరకాల విషయంలో మాత్రం తానే ఎలా నిర్ణయం చెబుతారని నిలదీశారు.యువతకు టికెట్లు ఇవ్వాలని చెబుతూ రేవూరి ప్రకాశ్‌రెడ్డికి మరోసారి అవకాశం ఇస్తామని చెప్పడం ఏంటని ఆమె ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి పూటకో మాట మాట్లాడుతున్నారని విమర్శించారు. సీఎం పదవిని కాపాడుకోవాలంటే నిబద్ధత అవసరమని వ్యాఖ్యానించారు. బీసీల పట్ల వివక్ష చూపుతున్నారంటూ ఆరోపించారు.మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిపైనా సుష్మిత ఘాటు వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్‌రెడ్డితో పాటు మరో 'పొంగు' ఉందని, ఆ పొంగు ఎక్కువ కాలం ఉండదని అన్నారు. ముఖ్యమంత్రి ఎవరో తెలియని పరిస్థితి ఉందంటూ విమర్శించారు. ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం తెలంగాణ కాంగ్రెస్‌లో చర్చనీయాంశంగా మారాయి.

# దక్కని చోటు..

మొదటి పేజీ రువాయి

బీజేపీ జాతీయ కార్యవర్గంలో తెలంగాణ నాయకులకు ప్రాతినిధ్యం దక్కకపోవడంపై గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పార్టీలో కొనసాగుతున్న వర్గ రాజకీయాలే దీనికి ప్రధాన కారణమని ఆరోపిస్తూ, రాష్ట్ర నేతలంతా తమ వైఖరిపై ఆత్మపరిశీలన చేసుకోవాలని అన్నారు.గతంలో రాష్ట్రానికి చెందిన సీనియర్ నేతలకు జాతీయ స్థాయిలో కీలక పదవులు దక్కేవని, కానీ ఈసారి ఒక్కరికి కూడా జాతీయ కార్యవర్గంలో చోటు కల్పించలేదని రాజా సింగ్ అన్నారు. తెలంగాణ బీజేపీలో నిరంతరం గ్రూప్ రాజకీయాలు నడుస్తున్నాయని, ప్రతి చిన్న విషయానికీ ఢిల్లీకి వెళ్లి ఒకరిపై ఒకరు ఫిర్యాదులు చేసుకునే సంస్కృతి పెరిగిపోయిందని విమర్శించారు. నాయకుల మధ్య ఉన్న ఈ తీవ్ర విభేదాల వల్లే 'తెలంగాణ నేతలు మారరు' అనే ముగింపునకు అధిష్ఠానం వచ్చి ఉంటుందని, అందుకే ఈ నిర్ణయం తీసుకుందని వ్యాఖ్యానించారు.అలాగే, దేశవ్యాప్తంగా పార్టీని బలోపేతం చేసేందుకు జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ నాయకత్వంలో ప్రత్యేక ప్రణాళికలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర నేతలంతా పాత విభేదాలను, స్వయం ప్రయోజనాలను పక్కనబెట్టి, పశ్చిమ బెంగాల్ తరహాలో ఐక్యంగా పోరాడి తెలంగాణలో పార్టీని అధికారంలోకి తీసుకురావడమే ధ్యేయంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఐకమత్యంతో పోరాడితేనే భవిష్యత్తులో పార్టీ అధిష్ఠానం తగిన గుర్తింపునిచ్చి, పదవులు కేటాయిస్తుందని స్పష్టం చేశారు.

## రైతుల ఆదాయాన్ని పెంచడమే
# బ్యాంకుల లక్ష్యం

మొదటి పేజీ రువాయి

హైదరాబాద్, ఆగస్టు 19: స్టేట్ లెవల్ బ్యాంకర్స్ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క బ్యాంకర్లకు కీలక సూచనలు చేశారు. అర్హత ఉన్న ప్రతి రైతుకూ సకాలంలో రుణాలు అందేలా బ్యాంకులే రైతుల వద్దకు వెళ్లాలని సూచించారు. రుణాలు ఇవ్వడమే కాకుండా రైతుల ఆదాయం పెంచడమే లక్ష్యంగా పనిచేయాలని స్పష్టం చేశారు. వ్యవసాయ రంగానికి 2026 జూన్ వరకూ రూ.52,337 కోట్ల రుణాలు అందించినట్లు తెలిపారు. డెయిరీ, మత్స్య, ఉద్యాన, పామాయిల్, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలకు మరింతగా రుణాలు పెంచాలని ఆదేశించారు. రుణం చెల్లించలేని రైతుల ఆదాయం ఎందుకు తగ్గిందో విశ్లేషించి, సమస్యలకు పరిష్కారాలు చూపాలని బ్యాంకర్లకు సూచించారు. మీవీజులకు రుణం మంజూరు చేయడమే కాకుండా సకాలంలో నిధులు అందించడం ముఖ్యమని అన్నారు. జ+మీాజు కింద రూ.4,463 కోట్ల విలువైన 16,265 ప్రతిపాదనలు ఆమోదించినట్లు వెల్లడించారు. రుణాల కోసం వ్యాపారులను పూచీకత్తు నిబంధనలతో ఇబ్బంది పెట్టవద్దని స్పష్టం చేశారు.క్యూర్, ప్యూర్, రేర్‌కు అనుగుణంగా ప్రత్యేక బ్యాంకింగ్ వ్యూహాలను రూపొందించాలని భట్టి విక్రమార్క సూచించారు. తెలంగాణ రైజింగ్ 2047 లక్ష్యాలకు అనుగుణంగా 'బ్యాంకింగ్ రోడ్‌మ్యాప్' సిద్ధం చేయాలని అన్నారు. 2034 నాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 1 ట్రిలియన్ డాలర్లకు, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్లకు చేర్చడమే లక్ష్యమని పేర్కొన్నారు. జనధన్ ఖాతాల్లో 19.13 లక్షల ఖాతాలు జీరో బ్యాలెన్స్‌లో ఉన్నాయని తెలిపారు. ప్రతి గ్రామానికీ బ్యాంకింగ్ సేవలు అందేలా బిజినెస్ కరస్పాండెంట్లను మరింత క్రియాశీలం చేయాలని ఆదేశించారు.

# సైన్యం చేతికి అధికార పగ్గాలు!

మొదటి పేజీ రువాయి

మునీర్‌కు అత్యంత సన్నిహిత వర్గాలు ఈ మేరకు పది సంవత్సరాల జాతీయ ప్రణాళికను సిద్ధం చేస్తున్నాయని కథనాలు వస్తున్నాయి.ఈ ప్రతిపాదిత ప్రణాళిక కేవలం ఆర్థిక సంస్కరణలకే పరిమితం కాకుండా దేశ పాలనా స్వరూపాన్నే మార్చేలా ఉంది. ఇందులో భాగంగా, కొత్త ప్రావిన్సులు, పరిపాలనా విభాగాలను ఏర్పాటు చేయడం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఆర్థిక వనరుల పంపిణీని సవరించడం వంటి అంశాలు ఉన్నాయని తెలుస్తోంది. అన్నింటికంటే ముఖ్యంగా దేశ కీలక నిర్ణయాల్లో సైన్యాన్ని 'సమాన వాటాదారుగా' మార్చాలనేది ప్రధాన ఉద్దేశంగా కనిపిస్తోంది. పాకిస్థాన్ రాజకీయాలు, విదేశాంగ విధానంలో సైన్యం ప్రభావం ఎప్పటినుంచో ఉన్నప్పటికీ, ఈసారి రాజ్యాంగబద్ధంగానే ఆ పాత్రను శాశ్వతం చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు స్పష్టమవుతోంది.అధ్యక్ష తరహా పాలన కోసం తుర్కియే, ఈజిప్ట్ దేశాల నమూనాలను స్ఫూర్తిగా తీసుకుంటున్నట్లు సమాచారం. ఈ వ్యవస్థ ద్వారా నిర్ణయాలు వేగంగా తీసుకోవచ్చని, విధానపరమైన స్థిరత్వం సాధ్యమవుతుందని సైనిక నాయకత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. అంతేగాక విదేశీ అధినేతలతో నేరుగా చర్చలు జరపడానికి అధ్యక్ష పాలన మరింత అనుకూలంగా ఉంటుందని వారు వాదిస్తున్నారు. అయితే, ఈ మార్పులు చేయాలంటే రాజ్యాంగంలో భారీ సవరణలు అవసరం. దీనికి రాజకీయ పార్టీల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదురయ్యే అవకాశం ఉంది.మరోవైపు, 'స్పెషల్ ఇన్వెస్ట్‌మెంట్ ఫెసిలిటేషన్ కౌన్సిల్' (ఎస్ఐఎఫ్‌సీ) కూడా పెట్టుబడులు, ఖనిజాలు, రక్షణ పరిశ్రమలు, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో పదేళ్ల ఆర్థిక ప్రణాళికను రూపొందిస్తోంది. రాజకీయ, ఆర్థిక రంగాల్లో ఒకేసారి సమూల మార్పులకు పాక్ సైన్యం వ్యూహరచన చేస్తున్నట్లు దీనిద్వారా అర్థమవుతోంది. ప్రస్తుతం ఈ ప్రణాళికలన్నీ ప్రతిపాదనల దశలోనే ఉన్నాయని, వీటి అమలుకు రాజకీయ ఏకాభిప్రాయం, రాజ్యాంగ సంస్థల ఆమోదం తప్పనిసరి అని నిపుణులు విశ్లేషిస్తున్నారు

## హరీశ్ రావు
# హౌస్ అరెస్ట్

మొదటి పేజీ రువాయి

మాజీ మంత్రి, సిద్దిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావును పోలీసులు కోకాపేట్‌లోని ఆయన నివాసంలో హౌస్ అరెస్ట్ చేశారు. హైదరాబాద్ సనత్‌నగర్‌లోని టిమ్స్ ఆస్పత్రిని సందర్శించేందుకు హరీశ్ రావు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో, అక్కడ ఉద్రిక్త పరిస్థితులు తలెత్తకుండా పోలీసులు ముందస్తు జాగ్రత్త చర్యగా ఆయన ఇంటి నుంచి బయటకు రాకుండా గృహ నిర్బంధం చేశారు.ఈ పర్యటన పిలుపు నేపథ్యంతో తెల్లవారుజాము నుంచే కోకాపేట్‌లోని ఆయన నివాసం వద్ద పోలీసులు భారీగా మోహరించారు. హరీశ్ రావు ఇల్లు విడిచి బయటకు రాకుండా పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేయడంతో ఆ ప్రాంతంలో వాతావరణం వేడెక్కింది. ఈ ఆకస్మిక పరిణామం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారగా... హరీశ్ రావు హౌస్ అరెస్ట్ వార్త తెలుసుకున్న బీఆర్ఎస్ శ్రేణులు, నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# నా రాజకీయ జీవితంలో చూడలేదు

మొదటి పేజీ రువాయి

చూడలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజాసమస్యలపై అసెంబ్లీ వేదికగా చర్చిస్తేనే వాటికి సరైన గుర్తింపు, విలువ ఉంటాయని, సభకు హాజరుకాకుండా బయట ఎంత మాట్లాడినా ప్రాధాన్యత ఉండదని తెలిపారు. గతంలో తాను సవాల్ చేసి అసెంబ్లీ నుంచి బయటకు వచ్చినప్పటికీ, తమ పార్టీ ఎమ్మెల్యేలు మాత్రం చివరి వరకు సభలోనే ఉంటూ ప్రజాసమస్యలపై పోరాడారని గుర్తుచేశారు. కానీ వైసీపీ నేతలు మాత్రం సభకు రాకుండా తప్పించుకోవడం వింతగా ఉందని, ప్రజాస్వామ్యాన్ని చులకన చేస్తున్న జగన్‌కు అసలు రాజకీయాలు అవసరమా అనే అనుమానం ప్రజల్లో కలుగుతోందని అన్నారు.గత ప్రభుత్వ హయాంలో జరిగిన గ్రూప్-1 అక్రమాలను కప్పిపుచ్చుకోవడానికే జగన్ అసెంబ్లీ నుంచి తప్పించుకుంటున్నారని, డీఎస్సీ అంశంపై కావాలనే తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. వైసీపీ హయాంలో కోత పెట్టిన బీసీ రిజర్వేషన్లను తమ ప్రభుత్వం తిరిగి పునరుద్ధరించిందని, ఈ నిర్ణయాన్ని రాష్ట్రవ్యాప్తంగా అన్ని వర్గాలు స్వాగతిస్తుంటే జగన్ ఇంకా బురదజల్లడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు.

# జెన్ జీపై మోదీ సర్కార్ ఫోకస్

మొదటి పేజీ రువాయి

కార్యక్రమంపై చర్చ జరిగినట్లు అధికార వర్గాలు తెలిపాయి.ఇటీవల దేశవ్యాప్తంగా నీట్ సహా ఇతర ప్రధాన ప్రవేశ పరీక్షల ప్రశ్నాపత్రాల లీకేజీ వ్యవహారం కలకలం రేపింది. తర్వాత ఢిల్లీలోని జంతర్ మంతర్ సహా అనేక ప్రాంతాల్లో విద్యార్థులు చేపట్టిన భారీ నిరసనలు, ఆందోళనల నేపథ్యంలో కేంద్రం తాజా నిర్ణయం చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా జులై 20న ఆందోళన బాట పట్టిన విద్యార్థులపై పోలీసులు జరిపిన లాఠీఛార్జ్ తీవ్ర విమర్శలకు దారితీసింది. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో కూడా ప్రతిపక్షాలు ఈ అంశంపై నిరసనలు తెలిపాయి. ఈ వివాదాల నడుమ జులై 25న ధర్మేంద్ర ప్రధాన్ విద్యాశాఖ మంత్రి పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలోనే యువతలో నెలకొన్న అసంతృప్తిని తొలగించి, వారిలో నమ్మకాన్ని కలిగించేందుకు కేంద్రం నేరుగా రంగంలోకి దిగినట్లు తెలుస్తోంది.ఇంకా ఈ వన్ డే వన్ యూనివర్సిటీ ఇనిషియేటివ్‌ను సమర్థవంతంగా అమలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఇద్దరు మంత్రులకు కీలక బాధ్యతలు అప్పగించినట్లు అధికార వర్గాల ద్వారా తెలిసింది. కేంద్ర విద్యాశాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి, కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడా శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయ- విశ్వవిద్యాలయాలు, ఇతర కేంద్ర మంత్రుల్ని సమన్వయం చేయనున్నారు. కేటాయించిన రోజున ఒక కేంద్ర మంత్రి వర్సిటీకి వెళ్లి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడతారు. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ లెక్కల ప్రకారం దేశంలో 57 కేంద్ర విశ్వవిద్యాలయాలు, 522 రాష్ట్ర విశ్వవిద్యాలయాలు సహా మొత్తం 1300 కంటే ఎక్కువ యూనివర్సిటీలు ఉన్నాయి

# బలూచిస్థాన్‌లో పాక్ దాడులు..

మొదటి పేజీ రువాయి

ఈ దాడుల్లో 30 మందికి పైగా పౌరులు మరణించారని ఆరోపణలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో బలోచ్ అమెరికన్ కాంగ్రెస్ అధ్యక్షుడు తారా చంద్.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు లేఖ రాశారు. ఈ విషయంలో తక్షణమే జోక్యం చేసుకుని, వాస్తవాలను నిగ్గు తేల్చాలని ఆయన కోరారు. పాకిస్థాన్ దుశ్చర్యలపై అంతర్జాతీయ స్థాయిలో ఒత్తిడి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.ఆగస్టు 12వ తేదీ తెల్లవారుజామున సురబ్ జిల్లాలోని గిదర్ ప్రాంతంలో నివాస గృహాలపై పాకిస్థాన్ వైమానిక దళం విచక్షణారహితంగా బాంబుల వర్షం కురిపించిందని, ఈ ఘటనలో మహిళలు, చిన్నారులతో సహా అనేకమంది పౌరులు ప్రాణాలు కోల్పోయారని, భారీగా ఆస్తి నష్టం జరిగిందని బలోచ్ సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో తారా చంద్ రాసిన లేఖలో కీలక అంశాలను ప్రస్తావించారు. "ఈ తీవ్రమైన ఆరోపణలపై మీ ప్రభుత్వం విచారణ జరపాలి. ఈ దాడుల్లో అమెరికాకు చెందిన విమానాలు, ఆయుధాలు, డ్రోన్లు, టెక్నాలజీ లేదా ఇతర సైనిక పరికరాలు ఏమైనా ఉపయోగించారా? అనే విషయాన్ని నిర్ధారించాలి. ఒకవేళ అమెరికా సరఫరా చేసిన ఆయుధాలను దుర్వినియోగం చేసినట్లు ఆధారాలు లభిస్తే, పాకిస్థాన్‌కు అందిస్తున్న సైనిక సహాయంపై సమీక్ష జరపాలి" అని ఆయన కోరారు.అంతేకాకుండా అంతర్జాతీయ మానవతా చట్టాలను ఉల్లంఘించిన ఈ ఘటనపై స్వతంత్ర దర్యాప్తునకు అమెరికా మద్దతు ఇవ్వాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకునేలా చూడాలని తారా చంద్ తన లేఖలో విజ్ఞప్తి చేశారు. "అధ్యక్షా.. ప్రపంచంలో ఏ చిన్నారి ప్రాణమైనా ఎంత విలువైందో, బలోచ్ చిన్నారి ప్రాణం కూడా అంతే విలువైంది. సాక్ష్యాలను ముందుగానే నిర్ధారించాలని మేము అమెరికాను కోరడం లేదు. వాస్తవాలను నిగ్గు తేల్చి, పౌరులను రక్షించి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని మాత్రమే కోరుతున్నాం" అని పేర్కొనడం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోంది.

### పాక్ వాదనను తిప్పికొట్టిన బలోచ్ సంఘాలు

అయితే, ఈ ఆరోపణలను పాకిస్థాన్ సైన్యానికి చెందిన మీడియా విభాగం ఇంటర్-సర్వీసెస్ పబ్లిక్ రిలేషన్స్ (ఐఎస్‌పీఆర్) గట్టిగా ఖండించింది. ఇది వైమానిక దాడి కాదని, ఓ ఉగ్రవాద సంస్థకు చెందిన వాహనంలో అమర్చిన శక్తిమంతమైన బాంబు అనుకోకుండా పేలిపోవడం వల్లే ఈ దుర్ఘటన జరిగిందని వివరణ ఇచ్చింది.పాక్ సైన్యం ఇచ్చిన ఈ వివరణను బలోచ్ కార్యకర్తలు, మానవ హక్కుల సంఘాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. ఐఎస్‌పీఆర్ ప్రకటన పూర్తిగా 'అబద్ధం, కల్పితం' అని కొట్టిపారేశాయి. పాక్ సైనిక ప్రతినిధి కార్యాలయం వివాదాస్పద సైనిక చర్యల విషయంలో తప్పుడు ప్రకటనలు చేయడంలో పేరుగాంచిందని ప్రముఖ బలోచ్ మానవ హక్కుల కార్యకర్త మీర్ యార్ బలోచ్ 'ఎక్స్' (ట్విట్టర్)లో పోస్ట్ చేశారు."సురబ్ ఊచకోత అనేది ఒక ప్రణాళిక ప్రకారం జరిగిన సామూహిక శిక్ష. పాక్ వైమానిక దళం చీకటి మాటున ఉద్దేశపూర్వకంగా పౌరులనే లక్ష్యంగా చేసుకుని దాడి చేసిందనడానికి స్థానిక ప్రజలే సాక్షులు" అని ఆయన అన్నారు. 'బలోచ్ వాయిస్ ఫర్ జస్టిస్' (బీవీజే) అనే మరో సంస్థ కూడా పాక్ సైన్యం బలూచిస్థాన్‌లో చేస్తున్న 'యుద్ధ నేరాలను' కప్పిపుచ్చుకోవడానికే ఇలాంటి కట్టుకథలు అల్లుతోందని ఆరోపించింది.

# ఎన్నికలకు సిద్ధంకండి..

మొదటి పేజీ రువాయి

కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా వైసీపీ శ్రేణులు ఐక్యంగా పని చేయాలని ఆ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ పిలుపునిచ్చారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో రాజమండ్రి రూరల్ నియోజకవర్గ నాయకులు, స్థానిక సంస్థల మాజీ ప్రజాప్రతినిధులతో ఆయన కీలక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణతో పాటు పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ, రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా దిగజారాయని విమర్శించారు. ప్రభుత్వంపై ప్రజల్లో వస్తున్న తీవ్ర వ్యతిరేకతను కప్పిపుచ్చేందుకు, దృష్టి మళ్లించేందుకు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. స్థానిక ఎన్నికలలో ప్రజల ఆమోదాన్ని అడ్డుకోవడానికి అధికార యంత్రాంగాన్ని, పోలీసులను ప్రయోగించే అవకాశం ఉందని, అన్నింటినీ ఎదుర్కొని పోరాటానికి సిద్ధం కావాలని నాయకులకు సూచించారు. వైసీపీకి ఉన్న ప్రజాదరణతో రాబోయే ఎన్నికల్లో విజయం మనదేనని ధీమా వ్యక్తం చేశారు. మరో ఏడాదిలో తన పాదయాత్ర ప్రారంభమవుతుందని చెప్పారు.

## మాజీ ఎమ్మెల్యే
# రేగా కాంతారావుకు ఊరట..

మొదటి పేజీ రువాయి

కొట్టివేసింది. పెళ్లి పేరుతో ఓ యువతిని లైంగికంగా వేధించారని ఆరోపిస్తూ హైదరాబాద్‌లోని పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో కాంతారావుపై కేసు నమోదైంది.తన ప్రైవేట్ ఫొటోలతో కాంతారావు బ్లాక్‌మెయిల్ చేస్తున్నారని యువతి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. అలాగే రియల్ ఎస్టేట్ వ్యవహారం పేరుతో తన వద్ద నుంచి రూ.4 లక్షలు తీసుకుని మోసం చేశారని కూడా ఆమె ఆరోపించినట్లు తెలుస్తోంది. ఈ ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కాంతారావును అదుపులోకి తీసుకున్నారు.తనపై నమోదైన కేసును సవాల్ చేస్తూ రేగా కాంతారావు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ చేపట్టిన ధర్మాసనం ఇరుపక్షాల వాదనలు విన్న అనంతరం ఆయనపై నమోదైన కేసును కొట్టివేసింది.

## కొండా సుస్మిత వ్యవహారంపై
# టీపీసీసీ సీరియస్

మొదటి పేజీ రువాయి

హైదరాబాద్, ఆగస్టు19: రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ కుమార్తె కొండా సుస్మిత వ్యవహారంపై తెలంగాణ పీసీసీ అగ్రహం వ్యక్తం చేసింది. సుస్మిత వ్యాఖ్యలపై ఆమె తల్లి కొండా సురేఖను వివరణ కోరాలని నిర్ణయించింది. మరోవైపు కొండ సుస్మితపై క్రమశిక్షణ కమిటీ ఇప్పటికే సీరియస్ అయిన సంగతి తెలిసిందే. ఆమెపై కఠిన చర్యలకు కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ కమిటీ సిద్ధమవుతోంది. సీఎం రేవంత్ రెడ్డి ప్రతిష్ఠను దెబ్బతీసేలా సుస్మిత వ్యాఖ్యలు ఉన్నాయని ఆ కమిటీ చైర్మన్ మల్లు రవి తీవ్రంగా ఖండించారు.పార్టీకి సంబంధించిన లక్ష్మణ రేఖను ఎవరు అతిక్రమించినా చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేశారు. కొండా సుస్మిత చేసిన వ్యాఖ్యలపై పూర్తి సమాచారాన్ని తెప్పించుకున్న తర్వాత ఆమెపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇంకో వైపు ఈ వ్యవహారంపై తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల బాధ్యురాలు మీనాక్షి నటరాజన్ ఆరా తీశారు. ఈ వ్యవహారంపై పూర్తి నివేదిక అందజేయాలని ఇప్పటికే టీపీసీసీ చీఫ్‌ను ఆమె కోరిన విషయం విదితమే.వరంగల్ జిల్లా గీసుకొండలో బుధవారం మంత్రి కొండా సురేఖ జన్మదిన వేడుకలను ఆమె అభిమానులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొండా సురేఖ కుమార్తె సుస్మితా పటేల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రానున్న ఎన్నికల్లో పరకాల నుంచి తాను బరిలో దిగుతానని ప్రకటించారు. పార్టీ అధిష్ఠానం తనకు టికెట్ ఇవ్వకున్నా.. ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తానని వెల్లడించారు. అలాగే సీఎం రేవంత్ రెడ్డిపై కీలక వ్యాఖ్యలు చేశారు. సుస్మిత వ్యాఖ్యలు మీడియా, సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ నేపథ్యంలో ఆమె వ్యాఖ్యలపై పార్టీ సీరియస్ అయింది.




### సన్న వరి సాగు రైతులకు

# ముఖ్య సమాచారం

**జన్నారం జనం పవర్ జర్నలిస్ట్ ఆగస్టు 19**

జన్నారం: ప్రభుత్వం నిర్ణయించిన ఏడు సన్న వరి రకాలను సాగు చేసిన రైతులు సెప్టెంబర్ 10వ తేదీలోగా విత్తన డీలర్ వద్ద ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని వ్యవసాయ శాఖ సూచించింది. నమోదు చేసుకున్న రైతులకు మాత్రమే క్వింటాల్‌కు రూ.500 బోనస్ వర్తిస్తుందని తెలిపింది.తెలంగాణ సోనా (=చీ= 15048), సాంబ మషూరి (BPT 5204), KNM 1638, HMT kþH , CÉÕ ls yŽT, WGL 44, KNM 7715 రకాలు ప్రభుత్వం గుర్తించిన సన్న రకాలుగా పేర్కొంది. రైతులు పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డు, విత్తన కొనుగోలు రసీదుతో సంబంధిత విత్తన డీలర్‌ను సంప్రదించి నమోదు పూర్తి చేసుకోవాలని కవ్వాల్ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి బాధావత్ అఖిల్ నాయక్ కోరారు. గడువులోగా నమోదు చేసుకుని బోనస్ ప్రయోజనం పొందాలని సూచించారు.



### నూనె మిల్లులో

# ఘోర ప్రమాదం..

**యంత్రంలో ఇరుక్కున్న మహిళ చేయి**

**వరంగల్ జిల్లా జనం పవర్ జర్నలిస్ట్ ఆగస్ట్ 19**

నల్లబెల్లి: నల్లబెల్లి మండల కేంద్రంలోని ఓ నూనె మిల్లులో బుధవారం ప్రమాదం చోటుచేసుకుంది. రంగాపురం–కందగట్లకు చెందిన కవిత అనే మహిళ నూనె పట్టించేందుకు మిల్లుకు వచ్చింది. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు ఆమె చేయి నూనె మిల్లింగ్ యంత్రంలో ఇరుక్కుపోయింది.యంత్రంలో చేయి బలంగా ఇరుక్కోవడంతో కవిత తీవ్రంగా గాయపడింది. ప్రమాదంలో ఆమె చేయి విరిగిపోవడంతో తీవ్ర నొప్పితో బాధపడుతూ తల్లడిల్లిపోయింది. విషయం గమనించిన మిల్లు సిబ్బంది వెంటనే యంత్రాన్ని నిలిపివేసి, స్థానికుల సహాయంతో ఆమెను బయటకు తీశారు.అనంతరం తీవ్రంగా గాయపడిన కవితను చికిత్స నిమిత్తం హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. మిల్లులో భద్రతా చర్యలు పాటించకపోవడం వల్లే ప్రమాదం జరిగిందా? అనే అంశంపై స్థానికులు చర్చించుకుంటున్నారు. ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# 34 శాతము బిసిలకే

**స్థానిక సంస్థ ఎన్నికల లో 34 శాతము బి సిలకే :మంత్రి సవితమ్మ**

**పెనుకొండ ఆగష్టు 19 ,జనం పవర్ జర్నలిస్టు అనంతపురం జిల్లా ఇంచార్జ్ గంగాధర**

బీసీల అభ్యున్నతి, రాజకీయ సాధికారత కోసం ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిస్తూ ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సీఎం నారా చంద్రబాబు నాయుడు కు హృదయపూర్వక ధన్యవాదాలు.స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయంపై తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో బీసీ నాయకులు, కూటమి శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి నారా చంద్రబాబు నాయుడు కు ధన్యవాదాలు తెలియచేయడం జరిగింది...ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మన్లు వీరంకి గురుమూర్తి పేరేపి ఈశ్వర్ , మల్లెల ఈశ్వర్ , గ్రంథాలయ చైర్మన్ వడ్డే వెంకట్ , కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మండల ప్రజా పరిషత్ కార్యాలయం అవగాహన కార్యక్రమం

**సత్య సాయి జిల్లా బుక్క పట్నం ఆగస్టు 19 జనం పవర్ జర్నలిస్టు అనంతపురం జిల్లా ఇంచార్జ్ గంగాధర**

నేడు మన రాష్ట్ర వైద్య,విద్య,ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంత్రివర్యులు వై సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకుముదిగుబ్బ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ నిధుల నుండి 1,00,000/- రూపాయలు పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని ముఖ్యమైన గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించే బ్యానర్లు ఏర్పాటు చేయడానికి వినియోగిస్తున్నాము.రోడ్డు ప్రమాదాలు డ్రంక్ అండ్ డ్రైవ్ హెల్మెట్ ధరించకపోవడం శారీరక నేరాలు పి ఓ సి ఎస్ సో చట్టం గృహ హింస గంజాయి/మాదకద్రవ్యాల వినియోగం మైనర్ బాలికలబాలుర ప్రేమ పేరుతో వెళ్లిపోవడం మైనర్ ఎలోప్‌మెంట్స్ తదితర ముఖ్యమైన సామాజిక మరియు ప్రజా భద్రత అంశాలపై ఈ బ్యానర్ల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించబడుతుంది.నిరంతర ప్రజా అవగాహన కార్యక్రమాల ద్వారా ఇటువంటి సంఘటనలను నివారించడం, ప్రజల్లో భద్రతా చైతన్యాన్ని పెంపొందించడం ఈ కార్యక్రమం ప్రధాన



ఉద్దేశ్యం.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో హాజీవలి రూరల్ ఇన్స్పెక్టర్ సునీత పట్నం సబ్ ఇన్స్పెక్టర్ మహమ్మద్ ఆర్షద్ గ, డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసులు ,ఏవో రమేష్ బాబు సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు , పంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 34 శాతం రిజర్వేషన్

**హర్షం వ్యక్తం చేసిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి వడ్డే సిమెంట్ పోలన్న**





**సత్య సాయి జిల్లా బుక్కపట్నం ఆగస్టు 19 జనం పవర్ జర్నలిస్ట్ అనంతపురం ఇంచార్జ్ గంగాధర**

బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించే అంశాన్ని రాష్ట్ర కేబినెట్ ఆమోదించడంపై పత్తికొండ నియోజకవర్గ పరిశీలకులు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వడ్డే సిమెంట్ పోలన్న హర్షం వ్యక్తం చేశారు.పత్తికొండ పట్టణంలోని రెండో క్లస్టర్‌లో బుధవారం నిర్వహించిన ఇంటింటి ప్రచార కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు నాయకత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వడ్డే సిమెంట్ పోలన్న ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకుని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ సందర్భంగా పోలన్న మాట్లాడుతూ.. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో బీసీలకు 24 శాతం రిజర్వేషన్లు మాత్రమే కల్పించారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం బీసీలకు పెద్దపీట వేస్తూ 34 శాతం రిజర్వేషన్లకు కేబినెట్‌లో ఆమోదం తెలపడం చారిత్రాత్మక నిర్ణయమని పేర్కొన్నారు. బీసీలకు సామాజిక, రాజకీయ ప్రాధాన్యత కల్పించడంలో కూటమి ప్రభుత్వం మరోసారి తన చిత్తశుద్ధిని నిరూపించిందన్నారు.బీసీలకు న్యాయం చేసే విషయంలో తెలుగుదేశం పార్టీ ముందుంటుందని పోలన్న కొనియాడారు. రానున్న పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో కూడా బీసీలకు సముచిత ప్రాధాన్యత లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, వార్డు మెంబర్లు, కౌన్సిలర్లు తదితర స్థానాల్లో బీసీలకు మంచి అవకాశాలు కల్పిస్తారని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం బీసీల సంక్షేమం, రాజకీయ సాధికారతకు కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. బీసీలకు 34 శాతం రిజర్వేషన్లకు కేబినెట్ ఆమోదం లభించడం పట్ల బీసీ వర్గాలు, టీడీపీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయని అన్నారు.ఇంటింటి ప్రచారంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, బీసీ సంఘాల ప్రతినిధులు పాల్గొని కూటమి ప్రభుత్వ విధానాలను ప్రజలకు వివరించారు. ప్రజల నుంచి మంచి స్పందన లభించడంతో టీడీపీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది.

# మండల అభివృద్ధికి సమన్వయంతో పనిచేయాలి

**జనం పవర్ జర్నలిస్ట్, జైపూర్, చెన్నూర్ అర్సీ, రేగుంట వెంకటేష్, ఆగస్టు19**

జైపూర్ మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద 45 రోజులకు ఒకసారి నిర్వహించే మండల స్థాయి సమీక్ష సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారి ఆర్డీఓ గూడూరి శ్రీనివాస్‌రావు, ఎంపీడీఓ శ్రీపతి బాపురావు, తహసీల్దార్ వనజారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో మండలంలోని వివిధ ప్రభుత్వ శాఖల పనితీరు, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై సమగ్రంగా సమీక్షించారు.ఈ సందర్భంగా వివిధ శాఖలకు చెందిన మండల స్థాయి అధికారులు తమ తమ శాఖల ప్రగతి నివేదికలను సమర్పించారు. ఆయా శాఖల పరిధిలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పురోగతి, ఎదురవుతున్న సమస్యలు, వాటి పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలను అధికారులు వివరించారు. క్షేత్రస్థాయిలో ప్రభుత్వ సేవలు ప్రజలకు ఏ మేరకు అందుతున్నాయనే అంశంపైనా అధికారులు సమీక్షించారు.ముఖ్యంగా వ్యవసాయం, విద్య, వైద్యం, గ్రామీణాభివృద్ధి, సంక్షేమ పథకాలు తదితర కీలక రంగాలపై ప్రత్యేకంగా చర్చించారు. రైతులకు అందుతున్న సబ్సిడీలు, పంటల సాగు పరిస్థితులు, విద్యా ప్రమాణాల మెరుగుదలకు తీసుకుంటున్న చర్యలు, ప్రజలకు వైద్య సేవలను మరింత చేరువ చేయడం, సంక్షేమ పథకాల అమలు, లబ్ధిదారులకు అందుతున్న ప్రయోజనాలు తదితర అంశాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు.సమావేశంలో పలువురు సర్పంచ్‌లు తమ గ్రామాల్లో



నెలకొన్న సమస్యలను, అవసరమైన అభివృద్ధి పనులను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చారు. గ్రామాల అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టాలని కోరారు.ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి ఆర్డీఓ గూడూరి శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ సక్రమంగా చేరేలా అధికారులు బాధ్యతతో పనిచేయాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆదేశించారు. గ్రామస్థాయిలో ఎదురయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.అనంతరం ముదిగుంట గ్రామ సర్పంచ్ ఆకుల రవికుమార్, పంచాయతీ కార్యదర్శి సురేష్‌లను సన్మానించారు.ఈ కార్యక్రమంలో కార్యాలయ సూపరింటెండెంట్ జి. భాగ్యలక్ష్మి, మండలంలోని వివిధ గ్రామాల సర్పంచ్‌లు, సంబంధిత శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి భారీ అడుగు..

**మంథని అభివృద్ధికి భారీ అడుగు..ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలే లక్ష్యం**

**రూ.164.64 కోట్ల రోడ్డు పనులకు శంకుస్థాపన..**

**మంత్రులు శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు లతో కలిసి పాల్గొన్న ఎంపీ వంశీకృష్ణ**

**మంచిర్యాల జిల్లా జనం పవర్ జర్నలిస్ట్ (కందనూరి ప్రభాకర్ టౌన్ రిపోర్టర్ )ఆగస్టు 19**






మంథని బస్ డిపో వద్ద రూ.164.64 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లతో కలిసి పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ వంశీకృష్ణ మాట్లాడుతూ.. పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. రూ.164.64 కోట్ల రోడ్డు అభివృద్ధి పనులతో మంథని ప్రాంత అభివృద్ధికి మరింత వేగం వస్తుందని, ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని అన్నారు.ప్రజల అవసరాలే ప్రాధాన్యంగా, మౌలిక వసతుల బలోపేతమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఎంపీ స్పష్టం చేశారు. మంథని నుంచి పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలోని ప్రతి ప్రాంతానికి అభివృద్ధి ఫలాలు అందేలా నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో మంథని ప్రాంతంలో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు కృషి చేస్తామని, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడమే తన లక్ష్యమని ఎంపీ వంశీకృష్ణ పేర్కొన్నారు.

# చెన్నూరు నుంచే అత్యధిక పోలీసు ఉద్యోగాలు సాధించాలి

జనం పవర్ జర్నలిస్ట్,చెన్నూర్, చెన్నూర్‌ఆర్సి, రేగుంట వెంకటేష్, ఆగస్ట్ 19

మంచిర్యాల జిల్లా, చెన్నూరు పట్టణంలో కాకా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎస్ఐ, కానిస్టేబుల్ పోటీ పరీక్షలకు అభ్యర్థులను సిద్ధం చేసేందుకు ఏర్పాటు చేసిన కాకా ఫ్రీ కోచింగ్ సెంటర్‌ను మంత్రి వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డీసీపీ భాస్కర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి, ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ.. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతీ, యువకులు ఈ ఉచిత కోచింగ్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అభ్యర్థులు కష్టపడి చదివి పోలీసు ఉద్యోగాలు సాధించి ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు. "చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుంది. కష్టపడి చదివి ఉద్యోగాలు సాధించాలి. ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాల్లో చెన్నూరు నుంచి అత్యధిక మంది ఎంపిక కావాలి. పోలీసు నియామకాల్లో చెన్నూరు టాప్‌లో నిలవాలి" అని వారు ఆకాంక్షించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన నిరుద్యోగ యువతకు పోటీ పరీక్షల్లో మెరుగైన శిక్షణ అందించాలనే లక్ష్యంతో కాకా ఫౌండేషన్ ఈ ఉచిత కోచింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. అభ్యర్థులు అందుబాటులో ఉన్న ఈ అవకాశాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకుని లక్ష్యసాధన దిశగా ముందుకు సాగాలని సూచించారు.



# పౌనూర్ పుష్కర ఘాట్‌కు మహర్దశ

■భక్తుల చిరకాల స్వప్నం సాకారం దిశగా తొలి అడుగు
■స్థల పరిశీలన చేసిన అధికారులు

జన పవన్ జర్నలిస్ట్, జైపూర్, చెన్నూర్ అర్సీ, రేగుంట వెంకటేష్, ఆగస్టు 19

మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం పౌనూర్ గ్రామం నుంచి గోదావరి నది పుష్కర ఘాట్‌కు రహదారి సౌకర్యం కల్పించాలన్న గ్రామ ప్రజలు, భక్తుల చిరకాల కోరిక సాకారం దిశగా తొలి అడుగు పడింది. పుష్కర ఘాట్‌కు రహదారి నిర్మించాలని గ్రామ సర్పంచ్ వేముల సుధా తిరుపతి గౌడ్ మంత్రి వివేక్ వెంకటస్వామిని కలిసి చేసిన విజ్ఞప్తికి సానుకూల స్పందన లభించింది. మంత్రి ఆదేశాల మేరకు బుధవారం డీఈ, ఏఈ అధికారులు పౌనూర్ గ్రామానికి చేరుకుని ప్రతిపాదిత పుష్కర ఘాట్ రహదారి నిర్మాణ ప్రాంతాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రహదారి నిర్మాణానికి అనువైన మార్గం, అందుబాటులో ఉన్న స్థలం, నిర్మాణానికి సంబంధించిన ఇతర సాంకేతిక అంశాలను అధికారులు పరిశీలించి వివరాలు సేకరించారు.

## ఏళ్ల నాటి సమస్యకు పరిష్కారం దిశగా అడుగులు

పౌనూర్ నుంచి గోదావరి నది వరకు సరైన రహదారి సౌకర్యం లేకపోవడంతో ఏళ్లుగా భక్తులు, గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా గోదావరి స్నానాలకు, వేణుగోపాలస్వామి దర్శనానికి వచ్చే భక్తులకు రాకపోకలు ఇబ్బందికరంగా మారుతున్నాయని గ్రామస్థులు తెలిపారు. పుష్కర ఘాట్‌కు పక్కా రహదారి నిర్మాణం జరిగితే భక్తుల ప్రయాణం సులభతరం కావడంతో పాటు, పౌనూర్ గ్రామానికి కూడా రవాణా సౌకర్యం మరింత మెరుగుపడుతుందని గ్రామస్థులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## మంత్రి, సర్పంచ్‌కు గ్రామస్థుల కృతజ్ఞతలు

గ్రామ ప్రజల చిరకాల సమస్యను మంత్రి వివేక్ వెంకటస్వామి దృష్టికి తీసుకెళ్లి, రహదారి నిర్మాణం కోసం ప్రత్యేకంగా చొరవ చూపిన సర్పంచ్ వేముల సుధా తిరుపతి గౌడ్‌కు గ్రామస్థులు అభినందనలు తెలిపారు. విజ్ఞప్తి చేసిన వెంటనే స్పందించి అధికారులను క్షేత్రస్థాయి పరిశీలనకు పంపిన మంత్రి వివేక్ వెంకటస్వామికి కృతజ్ఞతలు తెలిపారు. పుష్కర ఘాట్ రహదారి నిర్మాణం త్వరలోనే కార్యరూపం దాల్చి భక్తుల చిరకాల స్వప్నం సాకారం అవుతుందని సర్పంచ్ సుధా తిరుపతి గౌడ్ ఆశాభావం వ్యక్తం చేశారు. రహదారి నిర్మాణం పూర్తయితే గోదావరి తీరానికి వచ్చే భక్తులకు ఎంతో సౌకర్యం కలగడంతో పాటు, పౌనూర్ ప్రాంత అభివృద్ధికి కూడా ఇది దోహదపడుతుందని ఆమె పేర్కొన్నారు.



# జీవో నెం. 97ను తక్షణమే రద్దు చేయాలి

## డిప్లొమా విద్య ప్రాధాన్యతను కాపాడాలి  పి డి ఎస్ యు

నస్పూర్, జనం పవర్ జర్నలిస్టు,మంచిర్యాల జిల్లా,స్టాఫ్ రిపోర్టర్ గుడికందుల రాంబాబు,ఆగస్టు 19 :

నస్పూర్, మంచిర్యాల జిల్లా: యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెం. 97ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మంచిర్యాల జిల్లా నస్పూర్‌లోని పాలిటెక్నిక్ విద్యార్థులు శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్న వారికీ మద్దత్తు గా ౹ాణూఖ విద్యార్థి సంఘం సంఘీభావం తెలియ జేయడం జరిగింది. ఈ సందర్భంగా ౹ాణూఖ జిల్లా ఉపాధ్యక్షులు పి. సికిందర్ విద్యార్థులు మాట్లాడుతూ...తెలంగాణముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకొచ్చిన శక్తి స్కీం, జీవో నెం. 97 కారణంగా తమ విద్యా భవిష్యత్తు తీవ్రంగా ప్రభావితమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. పాలిటెక్నిక్ డిప్లొమా పూర్తి చేసిన తర్వాత ఇంజినీరింగ్‌లో ఉన్నత విద్య అభ్యసించాలనుకునే విద్యార్థులు, తాజా నిర్ణయాల వల్ల మళ్లీ ఇంటర్మీడియట్ చదవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు. దీనివల్ల తమ విలువైన మూడు సంవత్సరాల విద్యా కాలం వృథా అయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ పేరుతో డిప్లొమా కోర్సులను ఐటీఐలు, ఏటీసీలతో అనుసంధానం చేయడం వల్ల డిప్లొమా విద్య ప్రాధాన్యత, ప్రత్యేకత దెబ్బతింటుందని విద్యార్థులు అన్నారు. సాంకేతిక విద్యను బలోపేతం చేయాల్సిన ప్రభుత్వం, డిప్లొమా విద్యను సాధారణ శ్రామిక శిక్షణ స్థాయికి తీసుకెళ్లే విధంగా నిర్ణయాలు తీసుకోవడం సరికాదన్నారు. అదేవిధంగా స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ (ూదీజు) స్వతంత్రతను దెబ్బతీసే విధంగా జీవో నెం. 97 ఉందని ౹ాణూఖ నాయకులు విమర్శించారు. పాలిటెక్నిక్ విద్యకు ప్రత్యేక గుర్తింపు, సాంకేతిక విద్యా ప్రమాణాలు, విద్యార్థుల ఉన్నత విద్య అవకాశాలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.



### PDSU ప్రధాన డిమాండ్లు

జీవో నెం. 97ను వెంటనే రద్దు చేయాలి.
పాలిటెక్నిక్ డిప్లొమా విద్య ప్రాధాన్యత, ప్రత్యేకతను కాపాడాలి.
డిప్లొమా విద్యను ఐటీఐలు, ఏటీసీలతో అనుసంధానం చేసే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి.
ూదీజు స్వతంత్రతను కాపాడాలి.
డిప్లొమా విద్యార్థులకు ఇంజినీరింగ్‌లో ఉన్నత విద్య అభ్యసించే అవకాశాలను ఎలాంటి ఆటంకాలు లేకుండా కొనసాగించాలి.
విద్యార్థుల భవిష్యత్తును ప్రభావితం చేసే నిర్ణయాలపై విద్యార్థి సంఘాలతో, సాంకేతిక విద్యా నిపుణులతో ప్రభుత్వం చర్చించాలి.


విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటమాడొద్దని, తక్షణమే జీవో నెం. 97ను రద్దు చేసి పాలిటెక్నిక్ విద్యార్థులకు న్యాయం చేయాలని ౹ాణూఖ డిమాండ్ చేసింది. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పాలిటెక్నిక్ విద్యార్థులను ఐక్యం చేసి మరింత పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని ౹ాణూఖ విద్యార్థి సంఘం హెచ్చరిస్తుంది. ఈ కార్యక్రమంలో ౹ాణూఖ జిల్లా ఉపాధ్యక్షులు కే. కార్తీక్, జిల్లా నాయకులు అంజి పటేల్ తదితరులు పాల్గొన్నారు.


# కూతురి సంచలన వ్యాఖ్యలు..కొండా సురేఖకు కాంగ్రెస్ నోటీసులు

తెలంగాణ కాంగ్రెస్‌లో అంతర్గత విభేదాలు మరోసారి తెరపైకి వచ్చాయి. పార్టీ క్రమశిక్షణ ఉల్లంఘనకు సంబంధించి మంత్రి కొండా సురేఖ, మాజీ మంత్రి జి. చిన్నారెడ్డికి కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ షోకాజ్ నోటీసులు జారీ చేసింది. మూడు రోజుల్లోగా లిఖితపూర్వకంగా వివరణ ఇవ్వాలని ఆదేశించింది.

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డిని లక్ష్యంగా చేసుకుని మంత్రి కొండా సురేఖ కుమార్తె కొండా సుష్మిత చేసిన బహిరంగ వ్యాఖ్యలను పార్టీ నాయకత్వం తీవ్రంగా పరిగణించింది. ఈ వ్యాఖ్యలపై మంత్రి సురేఖ నుంచి వివరణ కోరింది. పార్టీ క్రమశిక్షణకు విరుద్ధంగా ప్రభుత్వ పెద్దలపై బహిరంగంగా వ్యాఖ్యలు చేయడంపై కాంగ్రెస్ నాయకత్వం అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ వ్యవహారంపై మూడు రోజుల్లోగా సమగ్ర వివరణ ఇవ్వాలని సురేఖను ఆదేశించింది. ఇటీవల జరిగిన ఓ సభలో రేవూరి ప్రకాశ్ రెడ్డిని మరోసారి గెలిపించాలని సీఎం రేవంత్ పిలుపునిచ్చారు. దీన్ని తీవ్రంగా పరిగణించిన సుష్మిత.. అధిష్ఠానాన్ని సంప్రదించుకుండా మీరెలా అభ్యర్థిని ప్రకటిస్తారని సీఎం రేవంత్‌ను ప్రశ్నించారు. టికెట్ ఇచ్చినా.. ఇవ్వకపోయినా పరకాల నుంచి తాను పోటీ చేసి గెలిచి తీరతానని తేల్చి చెప్పారు

మరోవైపు వనపర్తి జిల్లా కాంగ్రెస్‌లోనూ వివాదం తెరపైకి వచ్చింది. స్థానిక ఎమ్మెల్యేపై బహిరంగంగా అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యవహారంలో మాజీ మంత్రి జి. చిన్నారెడ్డికి క్రమశిక్షణ కమిటీ నోటీసులు ఇచ్చింది. తన వ్యాఖ్యలపై మూడు రోజుల్లోగా వివరణ ఇవ్వాలని స్పష్టం చేసింది. డబ్బులు తీసుకొని ఎమ్మెల్యే సీట్లు కేటాయించారని ఇటీవల చిన్నారెడ్డి ఆరోపించారు. అందుకే తనకు గత అసెంబ్లీ ఎన్నికల్లో సీటు రాలేదని పేర్కొన్నారు. ఫలితంగా వనపర్తి నియోజకవర్గాన్ని నాశనం చేశారని తెలిపారు. తాను కాంగ్రెస్‌లోనే కొనసాగుతానని.. అవినీతికి పాల్పడేవారిని బయటకు గెంటేస్తామంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సొంత పార్టీ ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ నేతలపై పార్టీ లైన్ దాటి బహిరంగంగా విమర్శలు చేస్తే సహించబోమని క్రమశిక్షణ కమిటీ హెచ్చరించినట్లు సమాచారం. ఇద్దరు సీనియర్ నేతలకు ఒకేసారి నోటీసులు జారీ కావడంతో తెలంగాణ కాంగ్రెస్‌లో రాజకీయ చర్చ మొదలైంది. పార్టీ టికెట్ల అంశం చుట్టూ కొనసాగుతున్న అసంతృప్తి ఈ పరిణామాలతో మరోసారి బయటపడినట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.







బౌద్ధ వర వధువు పరిచయ వేదిక

# పోస్టర్ విడుదల

నార్నూర్, జనం పవర్ జర్నలిస్ట్(ఆగస్టు 19):

వామన్ దాదా కర్డక్ 104వ జయంతిని పురస్కరించుకుని ఈ నెల 23న ఆదివారం ఆదిలాబాద్‌లోని కైలాస్‌నగర్ బౌద్ధ విహార్‌లో బౌద్ధ వర వధువు పరిచయ వేదిక కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు సమతా ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు సత్యవాన్ చిక్టే తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను బుధవారం నార్నూర్ మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద ఆయన విడుదల చేశారు. బౌద్ధ యువతీ యువకులకు వివాహ సంబంధాల పరిచయ వేదికగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రవీంద్ర జీవనే, దయానంద్ నరవాడ, అనిల్ సావడే, శ్రావణ్ వాగ్మరి, దయానంద్ జాడే తదితరులు పాల్గొన్నారు.




# ఖాళీల భర్తీకి స్పాట్ కౌన్సిలింగ్

జనం పవర్ జర్నలిస్టు వేల్పుల నగేష్ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ ఆగస్టు 19,

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థచే నడుపబడుతున్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం గ్రూపులలో మిగిలి ఉన్న ఖాళీలను భర్తీకి స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ / టి జి ఎస్ డబ్ల్యు ఆర్ ఐ ఈ ఎస్ సమన్వయకర్త రామ కళ్యాణి ఒక ప్రకటనలో తెలిపారు. మంచిర్యాల జిల్లాలోని బాలుర (బెల్లంపల్లి, సిఓఈ జైపూర్, మంచిర్యాల, కాసిపేట)/ బాలికల (లక్షెట్టిపేట, చెన్నూర్, మందమర్రి, బెల్లంపల్లి) జూనియర్ కళాశాలల యందు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం గ్రూపులలో అతి కొద్ది ఖాళీలను, బాలికలచే భర్తీ చేయుటకు గాను, బాలికలకు లక్షెట్టిపేట లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల, బాలురకు జైపూర్ లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో ఈ నెల 6వ తేదీన స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అర్హత కలిగిన బాలికలు ఈ నెల 6వ తేదీ ఉదయం 9 గంటలకు లక్షెట్టిపేటలో, బాలురు జైపూర్ లో తమ అర్హతలను తెలియజేసే ఒరిజినల్ సర్టిఫికెట్లు, నకలు ప్రతులతో హాజరు కావలసి ఉంటుందని తెలిపారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు దరఖాస్తుల రిజిస్ట్రేషన్, మధ్యాహ్నం 1 గంట తర్వాత మెరిట్ జాబితా ప్రకటన, 2 గంటల తర్వాత కౌన్సిలింగ్ నిర్వహించి, సీట్లు కేటాయించిన జాబితా ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు రాష్ట్రంలో మార్చి, 2026 నిర్వహించిన పరీక్షలలో ఒకే ప్రయత్నంలో ఎస్.ఎస్.సి./ సి.బి.ఎస్.ఈ./ ఐ.సి.ఎస్.ఈ. ఉత్తీర్ణులై ఉండాలని, 10వ తరగతిలో వచ్చిన మార్కుల ప్రాతిపదికన మెరిట్ లో, కుల ప్రాతిపదికన, అడ్మిషన్లు కల్పించడం జరుగుతుందని, అభ్యర్థులు మంచిర్యాల / ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో దరఖాస్తు చేసుకోవాలని, 10వ తరగతిలో తెలుగు మీడియంలో చదివిన విద్యార్థులు కూడా ఇంగ్లీష్ మీడియం కళాశాలలలో దరఖాస్తు చేసుకోవచ్చని, ఒరిజినల్ ఎస్.ఎస్.సి. మార్కుల మెమో ప్రతిని కౌన్సెలింగ్ సమయంలో సమర్పించాలని, అభ్యర్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం పట్టణ ప్రాంతంలో 2 లక్షల రూపాయలు, గ్రామీణ ప్రాంతంలో 1 లక్ష 50 వేల రూపాయల లోపు ఉండాలని, ఇందుకు సంబంధించిన ఆదాయ ధృవీకరణ పత్రాన్ని జనవరి 1, 2026 న / అంతకుముందు తేదీలో తహశీల్దార్ చే జారీ చేయబడి ఉండాలని తెలిపారు. అభ్యర్థుల వయస్సు ఆగస్టు 31, 2026 నాటికి 17 సంవత్సరాలు మించకూడదని, ఎస్.సి. అభ్యర్థులకు ఒక సంవత్సరం సడలింపు ఉంటుందని, అభ్యర్థులు కేటాయించిన సంస్థలో అడ్మిషన్ పొందే సమయంలో, విద్యార్హతలకు సంబంధించిన అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్ల తో పాటు, సంబంధిత తహశీల్దార్ జారీ చేసిన ఒరిజినల్ కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలను సమర్పించాలని, 2026-27 తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల అర్హత పరీక్ష రాసినటువంటి బాల బాలికలకు ప్రాధాన్యత కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఇదివరకు జోనల్ అధికారి కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్న వారు, వివిధ కళాశాలలో దరఖాస్తు సమర్పించిన వారు కూడా స్పాట్ కౌన్సిలింగ్ కు హాజరుకావాలని, అడ్మిషన్ పొందిన వారు మరుసటి రోజు కళాశాలలో చేరవలసి ఉంటుందని తెలిపారు. ఈ నెల 10వ తేదీ నాటికి ఒరిజినల్ సర్టిఫికెట్లు సమర్పించని యెడల అడ్మిషన్ రద్దు చేయబడుతుందని తెలిపారు.



# స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**నార్నూర్, జనం పవర్ జర్నలిస్ట్ (ఆగస్టు 18):**

ప్రతి పేద కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అందిస్తోందని తాడిహత్నూర్ గ్రామ సర్పంచ్ రాథోడ్ దిలీప్ అన్నారు. బుధవారం నార్నూర్ మండలంలోని తాడిహత్నూర్ గ్రామంలో లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. గ్రామంలో మొత్తం 1,264 మంది రేషన్ లబ్ధిదారులు ఉన్నారని, త్వరలోనే అందరికీ స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ పూర్తి చేస్తామని సర్పంచ్ తెలిపారు. కార్యక్రమంలో రేషన్ డీలర్ జాదవ్ బాలాజీ, యువరాజ్ జాదవ్, మోతిరాం రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

### పక్కా భవనం&బిసి కమ్యూనిటీ హాల్

# మంజూరు కోసం వినతి

**అనంతపురం శింగనమల ఆగష్టు 19 జనం పవర్ జర్నలిస్టు అనంతపురం జిల్లా ఇంచార్జ్ గంగాధర**




నార్పల మండలంలోని ఎం.జె.బి. పాఠశాలకు పక్కా భవనం మంజూరు చేయించడం కోసం ప్రత్యేక చొరవ తీసుకుని, పాఠశాల భవనానికి సంబంధించి అవసరమైన ప్రక్రియను ముందుకు తీసుకెళ్లి మంజూరు చేపించేందుకు చర్యలు తీసుకోవడం జరిగింది.అలాగే 430 మంది బాలికలకు ఉపయోగపడే బీసీ గర్ల్స్ హాస్టల్ మంజూరు కోసం బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవీతమ వినతిపత్రం సమర్పించాను.అదేవిధంగా నియోజకవర్గంలోని బీసీ వర్గాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని బీసీ కమ్యూనిటీ హాళ్ల మంజూరు కోసం కూడా మంత్రి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.



# జర్నలిస్టుల స్థలాలపై కలెక్టర్ కి వినతి

**పుట్టపర్తి కొత్తచెరువు ఆగస్టు 19 జనం పవర్ జర్నలిస్టు అనంతపురం జిల్లా ఇంచార్జ్ గంగాధర**

జర్నలిస్టులకు కేటాయించిన స్థలాలను ఆక్రమణల నుంచి రక్షించాలని కోరుతూ పలువురు పాత్రికేయులు కలెక్టర్ శ్యాంప్రసాద్ కు వినతిపత్రం అందజేశారు 2009లో కప్పలబండ దగ్గర 18 మంది జర్నలిస్టులకు మూడు సెంట్లు చొప్పున పట్టాలు మంజూరయ్యాయి అని తెలిపారు ప్రస్తుతం స్థలాలపై కొందరు ఆక్రమణలకు ప్రయత్నిస్తున్నారని ఈ వ్యవహారంలో కోర్టు జర్నలిస్టులకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందని ఈ విషయమై తమకు న్యాయం చేయాలని కలెక్టర్ ను పాత్రికేయ మిత్రులు కోరడం జరిగింది




# 33 మంది నిందితులకు శిక్షలు

**పోక్సో కేసులో నాంపల్లి కోర్టు సంచలన తీర్పు..**

**హైదరాబాద్ జనం పవర్ జర్నలిస్ట్ ఆగస్టు 19 :**

బాలికలపై లైంగిక దాడులకు సంబంధించిన 2015 నాటి సీఐడీ పోక్సో కేసులో నాంపల్లి కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. కేసులో మొత్తం 33 మంది నిందితులకు వివిధ శిక్షలను ఖరారు చేసింది. ఈ కేసులో ఐదుగురు నిందితులకు కోర్టు జీవిత ఖైదు విధించింది. మరో ముగ్గురు నిందితులకు 14 ఏళ్ల జైలు శిక్ష, 14 మందికి 10 ఏళ్ల జైలు శిక్ష విధిస్తూ తీర్పు చెప్పింది.కేసులో బాధితులుగా ఉన్న తొమ్మిది మంది బాలికలకు ఒక్కొక్కరికి రూ.5 లక్షల చొప్పున పరిహారం అందించాలని కోర్టు ఆదేశించింది. 2015లో సీఐడీ నమోదు చేసిన ఈ కేసుపై సుదీర్ఘ విచారణ అనంతరం నాంపల్లి కోర్టు తీర్పు వెలువరించింది. బాలికలపై నేరాలకు పాల్పడిన వారికి కఠిన శిక్షలు విధిస్తూ కోర్టు ఇచ్చిన తీర్పు ప్రాధాన్యత సంతరించుకుంది.

# నో మ్యాపింగ్,అనామలీస్ ఓటర్లకు నోటీసులు జారీ చేయాలి








- ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా నో మ్యాపింగ్, అనామలీస్ ఓటర్లకు నోటీసులు జారీ చేయాలి
- రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

**మంచిర్యాల,జనం పవర్ జర్నలిస్ట్, స్టాఫ్ రిపోర్టర్ గుడి కందుల రాంబాబు, ఆగస్టు19:**

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా నో మ్యాపింగ్, అనమలిస్ ఓటర్లకు భారత ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చట్టసి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముసాయిదా ఓటరు జాబితా, జిల్లాల వారీగా గుర్తించిన మ్యాపింగ్ కాని ఓటర్లు, అనామలీస్ వివరాలు, నోటీసులు జారీ, తదనంతరం విచారణ నిర్వహించే ప్రక్రియపై అన్ని జిల్లాల జిల్లా ఎన్నికల అధికారులు, ఎన్నికల నమోదు అధికారులు, సహాయ ఎన్నికల నమోదు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా నో మ్యాపింగ్, అనమలిస్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు అదనంగా 395 మంది ఎ.ఈ.ఆర్.ఓ. లను కేటాయించి, వారికి కొత్త లాగిన్లు ఏర్పాటు చేసి, ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. నో మ్యాపింగ్, అనామలీస్ ఓటర్లకు నోటీసులు జారీ చేసి, నిర్ణీత విధానంలో విచారణ నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కుమార్ దీపక్ మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలో గుర్తించిన 1 లక్ష 70 వేల 967 మ్యాపింగ్ కాని, అనామలీస్ ఓటర్లకు నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేసేందుకు బూత్ స్థాయి అధికారులు, సూపర్‌వైజర్లు, సంబంధిత సిబ్బందికి ప్రత్యేక శిక్షణ అందిస్తామని తెలిపారు. శిక్షణ అనంతరం అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేసి నోటీసుల జారీ, విచారణ ప్రక్రియను నిర్ణీత సమయంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, మంచిర్యాల రాజస్వ మండలాధికారి శ్రీనివాసరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చంద్రకళ, జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీ, అన్ని మండలాల తహసిల్దార్లు, సంబంధిత ఎన్నికల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కాక కోచింగ్ సెంటర్ ప్రారంభం

- మందమర్రిలో కాక కోచింగ్ సెంటర్ ను ప్రారంభించిన మంత్రి వివేక్ ఎంపీ వంశీకృష్ణ
- మందమర్రి యువత చేతుల్లోనే భవిష్యత్.. ఉద్యోగమే లక్ష్యం కావాలి: మంత్రి వివేక్, ఎంపీ వంశీకృష్ణ

**మంచిర్యాల జిల్లా జనం పవర్ జర్నలిస్ట్ (కందునూరి ప్రభాకర్ టౌన్ రిపోర్టర్) ఆగస్టు 19**

మందమర్రి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం, పోటీ పరీక్షల్లో విజయవంతంగా నిలబెట్టడం తమ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ స్పష్టం చేశారు. ఆర్థిక పరిస్థితులు ప్రతిభకు అడ్డంకి కాకూడదు.. ప్రతి పేద విద్యార్థి ప్రభుత్వ ఉద్యోగం సాధించే స్థాయికి ఎదగాలి అనే లక్ష్యంతో కాకా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మందమర్రిలో ఏర్పాటు చేసిన కాకా ఫ్రీ కోచింగ్ సెంటర్‌ను,మంత్రి వివేక్ వెంకటస్వామి, ఎంపీ వంశీకృష్ణ ప్రారంభించారు.

**పేదరికం అడ్డంకి కాదు.. ప్రతిభే ఆయుధం: మంత్రి వివేక్**

ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ.. పేద, మధ్యతరగతి కుటుంబాల యువతకు ఖరీదైన కోచింగ్ భారం కాకూడదనే ఉద్దేశంతో ఉచిత కోచింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. లిప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే కల ఉన్న ప్రతి యువతికి ఈ కేంద్రం ఒక బలమైన వేదికగా నిలవాలని ఆకాంక్షించారు.ఎస్ఐ, కానిస్టేబుల్ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు అందుబాటులో ఉన్న శిక్షణను పూర్తిస్థాయిలో వినియోగించుకుని పట్టుదలతో చదవాలని సూచించారు. అవకాశం మీ ముందుకు వచ్చింది.. ఇక విజయాన్ని మీ కష్టంతో సాధించాలి, అని యువతకు మంత్రి దిశానిర్దేశం చేశారు.మందమర్రి నుంచి అత్యధిక సంఖ్యలో ఎస్ఐలు, కానిస్టేబుళ్లు ఎంపికై రాష్ట్రస్థాయిలో ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు ప్రైవేట్ రంగంలోనూ ఉపాధి అవకాశాలు పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. నైపుణ్యాభివృద్ధి, ప్రత్యేక శిక్షణ, ఉద్యోగ అవకాశాల అనుసంధానం ద్వారా యువత భవిష్యత్తుకు బలమైన మార్గం చూపుతున్నామని తెలిపారు.

**కేసులు కాదు.. కెరీర్ కావాలి: ఎంపీ వంశీకృష్ణ**





ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ.. లితెలంగాణ సాధనలో "నీళ్లు, నిధులు, నియామకాలు" ప్రధాన ఆకాంక్షలని, యువతకు నియామకాలు, ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన బాధ్యతల్లో ఒకటని అన్నారు.యువత భవిష్యత్తును దెబ్బతీసే రాజకీయ వ్యాఖ్యలకు దూరంగా ఉండి, వారి కెరీర్‌పై దృష్టి పెట్టాలని సూచించారు. యువతకు కేసులు కావాలా? ఉద్యోగాలు కావాలా? మీ భవిష్యత్తును మీరే నిర్ణయించుకోవాలి, అని ఎంపీ వంశీకృష్ణ స్పష్టం చేశారు.విదేశీ భాషలు నేర్చుకుని అంతర్జాతీయ స్థాయిలో ఉద్యోగాలు సాధించడం కూడా యువతకు మంచి అవకాశమేనని అన్నారు. "కేటీఆర్ ఒక్కరే అమెరికా వెళ్లాలా? తెలంగాణ యువత విదేశాలకు వెళ్లి మంచి ఉద్యోగాలు సాధించకూడదా?" అని ప్రశ్నించారు.మంత్రి వివేక్ వెంకటస్వామి చొరవతో లిటామ్ కం ద్వారా తెలంగాణ యువతకు విదేశాల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఎంపీ తెలిపారు. ప్రభుత్వ శాఖలు, కాకా ఫౌండేషన్ అందిస్తున్న అవకాశాలను యువత సద్వినియోగం చేసుకుని తమ జీవితాలను మార్చుకోవాలని పిలుపునిచ్చారు. మందమర్రి నుంచి ఉద్యోగ విజయాల పరంపర రావాలి,ఒక కోచింగ్ సెంటర్ ప్రారంభం కావడం మాత్రమే కాదు.. ఇక్కడి నుంచి వందలాది మంది యువత ఉద్యోగాలు సాధించి తమ కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపాలన్నదే లక్ష్యం,అని నాయకులు పేర్కొన్నారు.కలలు కనడమే కాదు.. లక్ష్యాన్ని పెట్టుకోవాలి. లక్ష్యాన్ని పెట్టుకోవడమే కాదు.. కష్టపడాలి. కష్టపడడమే కాదు.. విజయం సాధించాలి. మందమర్రి యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉద్యోగ విజయాల పరంపర సృష్టించాలని మంత్రి వివేక్, ఎంపీ వంశీకృష్ణ పిలుపునిచ్చారు.కార్యక్రమంలో అధికారులు, కాకా ఫౌండేషన్ ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, యువత, పోటీ పరీక్షల అభ్యర్థులు పాల్గొన్నారు.

# విజయవంతమైన ఏజెన్సీ బంద్

**ఆదివాసీల హక్కుల పరిరక్షణ కోసం నిర్వహించిన బంద్‌కు విశేష స్పందన**

**తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు కోవ విజయ్ కుమార్**



**ఆసిఫాబాద్ జనం పవర్ జర్నలిస్ట్ ఆగస్టు 19**

ఆదివాసీల హక్కుల పరిరక్షణ, వారి సమస్యల పరిష్కారం కోసం ఆదివాసీ హక్కుల పోరాట సమితి (తుడుందెబ్బ) ఆధ్వర్యంలో కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన ఏజెన్సీ బంద్ విజయవంతమైంది. జిల్లాలోని అన్ని మండలాలతో పాటు ఆసిఫాబాద్ పట్టణంలోనూ బంద్ ప్రశాంతంగా, సంపూర్ణంగా కొనసాగింది. వ్యాపార, వాణిజ్య సంస్థలు స్వచ్ఛందంగా మూసివేసి బంద్‌కు మద్దతు ప్రకటించాయి.బంద్‌కు సహకరించిన వ్యాపారులు, దుకాణ యజమానులు, ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజలు, పోలీసు అధికారులు, సిబ్బంది, పత్రికా, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు తుడుందెబ్బ జిల్లా కమిటీ తరఫున జిల్లా అధ్యక్షుడు కోవ విజయ్ కుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఆదివాసీల ఆకాంక్షలు, హక్కుల పరిరక్షణ కోసం చేపట్టిన ఈ ఉద్యమానికి ప్రజలు చూపిన ఐక్యత, సహకారం తమకు మరింత బలాన్నిచ్చిందన్నారు. భవిష్యత్తులోనూ ఆదివాసీల హక్కుల పరిరక్షణ కోసం తుడుందెబ్బ చేపట్టే కార్యక్రమాలకు ఇదే విధంగా ప్రజలు, అన్ని వర్గాల వారు సహకరించాలని ఆయన కోరారు. బంద్‌ను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

### కదిరి గిరిప్రదక్షిణలో పెద్దయెత్తున

# శ్రీ వారి భక్తాదులు




**పుట్టపర్తి ఆగష్టు 19,జనం పవర్ జర్నలిస్టు అనంతపురం జిల్లా ఇంచార్జ్**

శ్రీ సత్య సాయి జిల్లా కదిరి రూరల్ కుమ్మర వాండ్ల పల్లి గ్రామంలో శ్రీ మత్ ఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి వారు కాటమ రాయుడుగా ,శ్రీ కొండల లక్ష్మీ నారసింహుడుగా వెలసిన స్తోత్రాద్రికి ప్రతి నెలా శ్రీ వారి జన్మ నక్షత్రం స్వాతి నక్షత్రం సందర్భంగా పెద్దయెత్తున కదిరి కొండ గిరి ప్రదక్షిణలో పాల్గొంటున్న భక్తులు.కొలిచినంతనే మోక్షం ప్రసాదించే ఆ దేవదేవుని స్తోత్రాద్రి గిరి ప్రదక్షిణలో పాల్గొంటుంటుంటే ఒక మానసిక ప్రశాంతత కలుగుతోందని సాక్షాత్తు శ్రీ వారు పాదం మోపిన కొండ ప్రదేశం కావడం వల్ల ఆయన సన్నిధిలోనే ఉన్నంత భక్తి భావన కలుగుతోందని భక్తులు విశ్వసిస్తున్నారు.ప్రతి నెలా శ్రీ వారి జన్మ నక్షత్రం స్వాతి నక్షత్రం సందర్భంగా భక్తులు గోవింద నామస్మరణతో,హరి నామ కీర్తలతో, భజనలతో గిరిప్రదక్షిణలో క్రమం తప్పకుండా పాల్గొంటున్నామని భక్తులు తెలిపారు.స్తోత్రాద్రి గిరి ప్రదక్షిణలో పాల్గొనే భక్తుల సౌకర్యార్థం పట్టణ ప్రముఖులు శ్రీ గాలివీటి వెంకట రమణ మరియు కుటుంబ సభ్యులు భక్తాదులకు కదిరి కొండ కొండల లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ ప్రాంగణం వద్ద మహా ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు.ఆలయ అధికారులు స్వామి వారి ప్రసాదం , శ్రీ ఖాద్రీ లక్ష్మీ నృసింహ సేవా సమితి సభ్యులు మంచినీటి , మజ్జిగ ప్యాకెట్లను భక్తులకు పంపిణీ చేశారు.

# రుచికరమైన,నాణ్యమైన ఆహారాన్ని అందించాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య**

**మంచిర్యాల,జనం పవర్ జర్నలిస్టు,స్టాఫ్ రిపోర్టర్ గుడికందుల రాంబాబు, ఆగస్టు 19:**









ప్రభుత్వ విద్యా సంస్థలలో చదువుతున్న విద్యార్థులకు సకాలంలో రుచికరమైన, పోషక విలువలు కలిగిన నాణ్యమైన ఆహారాన్ని అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య అన్నారు. బుధవారం జిల్లాలోని మంచిర్యాల పట్టణంలో గల కేంద్ర వంటశాలను సందర్శించి వివిధ విద్యాసంస్థలకు అల్పాహారం, జూనియర్ కళాశాలలకు మధ్యాహ్న భోజనం పంపిణీకి సంబంధించిన ఏర్పాట్లను మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అన్వేష్, అసిస్టెంట్ కమిషనర్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా సంస్థలలో జరుగుతున్న విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని తెలిపారు. హరే కృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్, అక్షయ పాత్ర ఫౌండేషన్, మన్నా ట్రస్ట్ ప్రతినిధులతో మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ సంబంధిత విద్యాసంస్థలకు అందించే అల్పాహారం, మధ్యాహ్నం భోజనం సక్రమంగా, నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నూతన ప్రభుత్వ ఆసుపత్రి లోని బిఈఆర్ఎ గదిని ఆర్ఎంఓ, ఈఎన్‌టి వైద్య నిపుణులు, డిఆర్‌డిఎ సదరం అధికారులతో కలిసి సందర్శించారు. బిఈఆర్ఎ గదిలో అందుబాటులో ఉన్న సౌకర్యాలు, ఎదురవుతున్న సమస్యలను అధికారులతో మాట్లాడి సమీక్షించారు. సంబంధిత గుత్తేదారుతో మాట్లాడి గుర్తించిన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, అవసరమైన పనులను ఎలాంటి జాప్యం లేకుండా పూర్తి చేసి సేవలు సక్రమంగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం విద్యాశాఖ సమన్వయంతో ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల కోసం నిర్వహిస్తున్న సదరం ప్రత్యేక శిబిరాన్ని మంచిర్యాల ఆర్ఎంఓ, సదరం అధికారులు, కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారిలతో కలిసి సందర్శించి శిబిరంలో జరుగుతున్న ఏర్పాట్లు, పిల్లలకు అందిస్తున్న సేవలను పరిశీలించారు. ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు అవసరమైన ధ్రువపత్రాలు, వైద్యపరమైన అంచనాలు, ఇతర సేవలు సులభంగా, సకాలంలో అందేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. పిల్లలు, వారి తల్లిదండ్రులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా శిబిరాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ అవసరమైన సేవలు అందేలా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ జయంతి వేడుకలకు
# కాంగ్రెస్ శ్రేణులు హాజరుకావాలి

**జన్నారం జనం పవర్ జర్నలిస్ట్ ఆగస్టు 19 :**



మాజీ ప్రధాని, దివంగత రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకుని జన్నారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళు లర్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రజాజ పిలుపు మేరకు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆదేశాలతో ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అజ్మీరా నందునాయక్ తెలిపారు. ఈ నెల 20న గురువారం ఉదయం 10:30 గంటలకు జన్నారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించనున్నారు. దేశాభివృద్ధికి రాజీవ్ గాంధీ చేసిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకోనున్నారు. మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అజ్మీరా నందునాయక్ కోరారు.


# పరిరక్షణ చర్యలు చేపట్టాలి

- ◆గనుల మూసివేత ప్రభావిత ప్రాంతాలలో పరిరక్షణ చర్యలు చేపట్టాలి
- ◆కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి

**మంచిర్యాల,జనం పవర్ జర్నలిస్టు,స్టాఫ్ రిపోర్టర్ గుడి కందుల రాంబాబు, ఆగస్టు 19:**








బొగ్గు గనుల మూసివేతతో ప్రభావితమయ్యే ప్రాంతాల పరిరక్షణపై ప్రత్యేక చర్యలు చేపట్టాలని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి అన్నారు. బుధవారం దేశవ్యాప్తంగా గల కోల్ ఇండియా, నైవేలి లిగ్నైట్ కార్పొరేషన్, ఇతర బొగ్గు సంస్థలు, సింగరేణి ప్రభావిత జిల్లాలకు చెందిన జిల్లా కలెక్టర్లు, సంబంధిత నోడల్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బొగ్గు గనుల మూసివేత ప్రభావాలకు సంబంధించి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ గనులను మూసివేసే సమయంలో పర్యావరణ పరిరక్షణపై ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని, గనుల మూసివేత అనంతరం పరిసర ప్రాంతాలపై పడే ప్రభావాన్ని తగ్గించే అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. గనుల మూసివేత కారణంగా ప్రభావితమయ్యే పరిసర గ్రామాల ప్రజలకు ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించడం, జీవనోపాధిని మెరుగుపరచడం, సామాజిక అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణపై కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు మాట్లాడుతూ శ్రీరాంపూర్, మందమర్రి ఏరియాలలో చేపడుతున్న గనుల మూసివేత సంబంధిత కార్యకలాపాలు, ప్రభావిత గ్రామాలలో సామాజిక అభివృద్ధి, ప్రజల ఉపాధి కల్పనకు సంబంధించి చేపడుతున్న కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైన్స్ ఎ.డి. జగన్మోహన్, పర్యవేక్షకులు మధుసూదన్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఎస్.ఎ.కోరిని కలిసిన
# డాక్టర్ తలారి రంగయ్య

**సెంట్రల్ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఎస్.ఎ.కోరిని కలిసిన మాజీ ఎంపీ డాక్టర్ తలారి రంగయ్య**

**అనంతపురం, ఆగస్టు 19, జనం పవర్ జర్నలిస్టు అనంతపురం జిల్లా ఇంచార్జ్**

అనంతపురం సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సియూఎపి వైస్ ఛాన్సలర్, ప్రొఫెసర్ ఎస్. ఎ. కోరిని అనంతపురం మాజీ పార్లమెంట్ సభ్యులు (ఎంపీ) డాక్టర్ తలారి రంగయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. విశ్వవిద్యాలయంలోని వైస్ ఛాన్సలర్ ఛాంబర్ లో ఈ భేటీ జరిగింది. ఈ సందర్భంగా యూనివర్సిటీ అభివృద్ధి, విద్యార్థులకు అందుతున్న విద్యా సౌకర్యాలు మరియు ఉన్నత విద్యా ప్రమాణాల పెంపునకు తీసుకుంటున్న చర్యలపై వారు చర్చించారు. జాతీయ స్థాయిలో యూనివర్సిటీ ప్రగతికి కృషి చేస్తున్న వీసీ ప్రొఫెసర్ ఎస్.ఎ. కోరి ని మాజీ ఎంపీ డాక్టర్ తలారి రంగయ్య ఈ సందర్భంగా అభినందించారు.

# విద్యపై పెట్టే ఖర్చు విద్యార్థుల భవిష్యత్తుకు పెట్టుబడి

- ◆ప్రభుత్వం కల్పించే విద్య అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి
- ◆రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖామంత్రి గడ్డం వివేకానంద

**మంచిర్యాల,జనం పవర్ జర్నలిస్టు, స్టాఫ్ రిపోర్టర్ గుడి కందుల రాంబాబు, ఆగస్టు 19**







ప్రభుత్వం విద్యారంగంపై పెట్టే ఖర్చు విద్యార్థుల భవిష్యత్తుకు పెట్టుబడి లాంటిదని, ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖామంత్రి గడ్డం వివేకానంద అన్నారు. బుధవారం జిల్లాలోని కోటపల్లి మండల కేంద్రంలో 50 లక్షల రూపాయల సి.ఎస్.ఆర్. నిధులతో బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో మరుగుదొడ్లు, స్నానపు గదులు, మరమ్మత్తుల పనులకు పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డి.సి.పి. ఎ.భాస్కర్, గిరిజన సంక్షేమ అధికారి సురేష్, మండల తహసిల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ సాంఘిక సంక్షేమ పాఠశాలకు 50 లక్షల రూపాయల సి.ఎస్.ఆర్. నిధులు, 30 లక్షల రూపాయల డి.ఎం.ఎఫ్.టి. నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. విద్యార్థులకు ఆహ్లాదకర వాతావరణంలో నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. 10వ తరగతి పూర్తి అయిన తర్వాత విద్యార్థుల కొరకు 200 వందల కోట్ల రూపాయల అంచనా వ్యయంతో 2 వేల 500 మంది విద్యార్థులు చదువుకునేలా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను వసతి గృహ సదుపాయంతో నిర్మించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో సన్న బియ్యంతో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందిస్తూ విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ వహించడం జరుగుతుందని, విద్యార్థుల సంక్షేమంలో భాగంగా 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జీలు పెంచడం జరిగిందని తెలిపారు. విద్యారంగ అభివృద్ధిలో భాగంగా నిష్ణాతులైన ఉపాధ్యాయులను నియమించడం జరిగిందని, భవిష్యత్తులో మరిన్ని నియామకాలు చేపట్టి విద్యారంగాన్ని మరింత బలోపేతం చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చెన్నూర్ మండల కేంద్రంలో 100 పడకల ఆసుపత్రిని పూర్తి సౌకర్యాలతో నిర్మించడం జరిగిందని, త్వరలోనే ప్రారంభించడం జరుగుతుందని, ప్రజల సౌకర్యార్థం 23 మంది వైద్యులను నియమించడం జరిగిందని తెలిపారు. పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతూ రాజ్యాంగంలో పొందుపరిచిన విద్యా హక్కును రాష్ట్రంలో సమర్థవంతంగా అమలు చేయడం జరుగుతుందని, మెరుగైన విద్యా విధానం కోసం కృషి చేస్తున్నామని తెలిపారు. విద్యాసంస్థలలో మధ్యాహ్న భోజనం, విద్యా బోధన, ఇతర సదుపాయాలపై ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చెన్నూర్ నియోజకవర్గంలో 3 ఆశ్రమ ఉన్నత పాఠశాలలు ఉన్నాయని తెలిపారు. విద్యార్థినులకు ప్రత్యేకంగా మూత్రశాలలు, మరుగుదొడ్లు ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి పాఠశాలను విద్యార్థులకు సౌకర్యవంతంగా అభివృద్ధి చేయడం జరుగుతుందని, తరగతి గదులు, వసతి గదులు, త్రాగునీరు, భోజనశాల ఇతర సౌకర్యాలను కల్పించడం జరుగుతుందని తెలిపారు. భీమారంలో భోజనశాల, అదనపు గదులు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. జైపూర్ మండల కేంద్రంలో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయడం, విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించడంతో జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల నుండి అధిక సంఖ్యలో విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలలో చేరుతున్నారని తెలిపారు. రాష్ట్రంలోనే మంచిర్యాల జిల్లాలో 6.14 శాతం అదనంగా విద్యార్థుల నమోదు జరిగిందని తెలిపారు. విద్య, వైద్య రంగాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు.




# సిమ్ కార్డు నిబంధనలు కఠినతరం..

**ఇకపై ఫొటో చెక్ తప్పనిసరి!**

డిజిటల్ మోసాలు, ఆర్థిక నేరాలకు అడ్డుకట్ట వేసేందుకు కేంద్ర టెలికాం విభాగం (డీఓటీ) కీలక నిర్ణయం తీసుకుంది. సిమ్ కార్డుల జారీ, వినియోగంపై నిబంధనలను మరింత కఠినతరం చేసింది. ఇందులో భాగంగా, ఒక వ్యక్తి గరిష్ఠంగా 9 సిమ్ కార్డులు మాత్రమే కలిగి ఉండాలన్న నిబంధనను పటిష్ఠంగా అమలు చేయాలని ఆదేశించింది. ఈ మేరకు ఆగస్టు 17న టెలికాం కంపెనీలకు సర్క్యులర్ జారీ చేసింది. ఈ నూతన నిబంధనల అమలు కోసం 'డిజిటల్ ఇంటెలిజెన్స్ ప్లాట్‌ఫామ్' (డీఐపీ) అనే ప్రత్యేక వ్యవస్థను ప్రవేశపెట్టారు. ఎవరైనా తొమ్మిది సిమ్ కార్డుల పరిమితిని మించితే, వారి ఫొటోను ఈ ప్లాట్‌ఫామ్‌లో అప్‌లోడ్ చేస్తారు. ఆగస్టు 23 నుంచి ఈ వ్యవస్థ అందుబాటులోకి రానుంది. టెలికాం కంపెనీలు కొత్త సిమ్ జారీ చేసే ముందు కస్టమర్ ఫొటోను ఈ డీఐపీ డేటాతో తప్పనిసరిగా సరిపోల్చుకోవాలి. ఒకవేళ పరిమితికి మించి సిమ్ కార్డులు ఉన్నట్లు తేలితే, సదరు వ్యక్తికి కొత్త సిమ్ జారీని నిరాకరించాలి. ఆగస్టు 24 నుంచి టెలికాం ఆపరేటర్లు ఈ డీఐపీ వెబ్‌సైట్‌ను ఎప్పటికప్పుడు నవీకరించాల్సి ఉంటుంది. నవంబర్ 30 నాటికి ఈ ప్రక్రియ అంతా రియల్ టైమ్‌లో పనిచేసేలా చూడాలని డీఓటీ స్పష్టం చేసింది. నిర్ణీత పరిమితికి మించి సిమ్ కార్డులు కలిగి ఉన్న వినియోగదారులు వాటిని స్వచ్ఛందంగా సరెండర్ చేయాలని సూచించింది. లేనిపక్షంలో, సంబంధిత టెలికాం కంపెనీలే వాటిని నిలిపివేస్తాయి. ఇదిలా ఉండగా, ఒక వ్యక్తి పేరు మీద ఎన్ని సిమ్ కార్డులు యాక్టివ్‌గా ఉన్నాయో తెలుసుకునేందుకు ప్రభుత్వం 'సంచార్ సాథీ' పోర్టల్‌ను ఇప్పటికే అందుబాటులోకి తెచ్చింది. వినియోగదారులు ఈ పోర్టల్ ద్వారా తమ వివరాలను సులభంగా తనిఖీ చేసుకోవచ్చు.

# ప్రిన్సిపల్ రూపారెడ్డి హత్య.. 27 సార్లు పొడిచారు: ఎస్పీ వెల్లడి



నల్గొండ జిల్లాలో సంచలనం సృష్టించిన స్కూల్ ప్రిన్సిపల్ రూపారెడ్డి హత్య కేసు మిస్టరీని పోలీసులు ఛేదించారు. విలాసాలకు అలవాటు పడిన ఇద్దరు మైనర్ విద్యార్థులే ఈ ఘాతుకానికి ఒడిగట్టినట్లు నిర్ధారించారు. నిందితుల్లో ఒకరు ఆమెను ఏకంగా 27 సార్లు కత్తితో పొడిచి అత్యంత కిరాతకంగా హత్య చేసినట్లు నల్గొండ ఎస్పీ శరత్ చంద్ర పవార్ వెల్లడించారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ ఈ కేసు వివరాలను వెల్లడించారు. ఈ నెల 11న కొండమల్లేపల్లిలోని నాగార్జున పాఠశాల ప్రిన్సిపల్ రూపారెడ్డి ఇంట్లో చోరీ చేసేందుకు ఇద్దరు విద్యార్థులు పథకం రచించారు. అందులో ఒకరు మాస్క్ ధరించి గోడ దూకి ఇంట్లోకి ప్రవేశించాడు. అయితే, ప్రమాదవశాత్తు మాస్క్ జారిపోవడంతో రూపారెడ్డి అతడిని గుర్తుపట్టారు. దీంతో భయాందోళనకు గురైన నిందితుడు, తన వెంట తెచ్చుకున్న కత్తితో ఆమెపై విచక్షణారహితంగా దాడి చేశాడు. 27 సార్లు పొడిచి చంపిన అనంతరం, ఆమె ఫోన్‌ను తీసుకుని అక్కడి నుంచి పరారయ్యాడు. ఈ కేసు దర్యాప్తు కోసం పోలీసులు ఐదు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, సుమారు 70 సీసీటీవీ కెమెరాలను క్షుణ్ణంగా పరిశీలించినట్లు ఎస్పీ తెలిపారు. పాఠశాల పునఃప్రారంభమైన తర్వాత గైర్హాజరైన వారిలో ఇద్దరు విద్యార్థులు విపరీతంగా డబ్బు ఖర్చు చేస్తున్నట్లు గుర్తించిన పోలీసులు, వారిని అదుపులోకి తీసుకుని విచారించడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. గతంలో హాస్టల్‌లో ఉన్న సమయంలో నిందితుడి వద్ద నగదు, సెల్‌ఫోన్ దొరకడంతో ప్రిన్సిపల్ రూపారెడ్డి అతడిని మందలించారు. అప్పటి నుంచి ఆమెపై కక్ష పెంచుకున్న నిందితుడు, ప్రధానంగా డబ్బు కోసమే ఈ హత్య చేసినట్లు విచారణలో వెల్లడైంది. నిందితుల నుంచి రూ.1.54 లక్షల నగదు, ఒక ఐఫోన్?ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నోట్లపై ఉన్న రక్తపు మరకలను ల్యాబ్‌లో పరీక్షించగా, అవి మనిషి రక్తమేనని నిర్ధారణ అయింది. నిందితులు మైనర్లు కావడంతో వారిని జువైనల్ జస్టిస్ బోర్డు ఎదుట హాజరుపరుస్తామని ఎస్పీ వివరించారు.

PRINTED AND PUBLISHED BY TUMU MOHAN RAO, ON BEHALF OF PRASHANTHI MEDIA PRIVATE LIMITED, PRINTED AT M/S. SREE SESHASAI ENTERPRISES, PLOT NO 96/1, CO-OPERATIVE INDUSTRIAL ESTATE, PHASE-II, GANDHI NAGAR, MEDCHAL-MALKAJGIRI DIST, TELANGANA-500037 AND PUBLISHED AT PRASHANTHI MEDIA PRIVATE LIMITED, H.NO. 6-3-571/1&7, FLAT NO. 101, 102, 103, 108 & 110, 1ST FLOOR, DAIMOND BLOCK, LUMBINI ROCKDALE, SOMAJIGUDA, HYDERABAD - 500082, TELANGANA STATE.